ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 18, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు




16వ పేజీలో...

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

# అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ

ప్రపంచంతో పోటీపడేలా ప్రజాప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

సన్నవడ్లకి రూ.500బోనస్, పంటల బీమా పథకం వంటి రైతు సంక్షేమ కార్యక్రమాల అమలు

జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ నియామకాలు పారదర్శకంగా భర్తీ

మున్నేరు వరద బాధితులను సంపూర్ణంగా ఆదుకుంటాం

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి



ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త: విద్యా, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, సాగునీటి రంగం, పారిశ్రామిక అభివృద్ధి, అడ్వాన్స్ టెక్నాలజీ వినియోగం వంటి ప్రాధాన్యత రంగాలలో ప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు.

16 లో..

# అంతా మీరే తింటే మరి మాకేది

ఆ బలమైన వర్గానికి ఇప్పటికే రెండు పదవులు

పాత కాంగ్రెస్ కార్యకర్తల అంతరంగం

జడ్‌పిటిసికి కూడా తీవ్ర పోటీ

అడుగడుగునా అధికార పార్టీలో ఇదే తంతు

ఈ తుఫాను ఏతీరాన్ని తాకేనో

అశ్వారావు పేట-ప్రభాతవార్త

9 లో..

# ప్రజా పాలన పేరుతో అభయహస్తం గ్యారెంటీల అమలుకు శ్రీకారం

ఆరోగ్యశ్రీ సేవలను రూ.10 లక్షలకు పెంచాం

రైతు రుణమాఫీ, గృహజ్యోతి లాంటి పథకాలు అమలు చేస్తున్నాం

ఘనంగా తెలంగాణ ప్రజా పాలన వేడుకలు

పాల్గొన్న రాష్ట్ర మంత్రి తుమ్మల

8 వ పేజీలో...

కొత్తగూడెం, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త: ప్రజాపాలన పేరిట అభయహస్తం గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఆరోగ్యశ్రీ సేవలను రూ.10 లక్షలకు పెంచడంతో పాటు రైతు రుణమాఫీ, గృహ జ్యోతి, మహాలక్ష్మీ లాంటి పథకాలు అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రగతి మైదానంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.



## 'భద్రాచలం ఐటిడిఏ పరిపాలన అధికారిగా సున్నం రాంబాబు'

9 లో..

# బల్దియాలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త: ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో నగర మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. తొలుత మహాత్మాగాంధీ, బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు మేయర్, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్లు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా అమరుల కుటుంబ సభ్యులకు స్వతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ సాయుధ పోరాట యోధులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభకాంక్షలు తెలిపారు. వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్‌గా ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 76 క్రితం తెలంగాణ ఇదే రోజున మన దేశంలో అంతర్భాగంగా మారిందన్నారు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తనం చెందిందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం అనాటి యావత్ సమాజం ఉందని, అనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయన్నారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు సామాజిక న్యాయం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. రెండు గ్యారంటీలు అమలు ప్రారంభించి చరిత్ర సృష్టించామన్నారు. ఆరోగ్య శ్రీ 10 లక్షల పెంపు, మహాలక్ష్మి, 500లకే గ్యాస్, 200 యూనిట్ల లోపు జీరో విద్యుత్ బిల్లు తదితర పథకాలతో ప్రతి ఇంటికి చేరామన్నారు. మహిళ శక్తి పథకం కింద వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఆరు మహిళా శక్తి క్యాంటీనుల ఏర్పాటు లక్ష్యంగా హన్మకొండ కలెక్టరేట్, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి, కాకతీయ యూనివర్సిటీ వద్ద ఇందిరా క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. మరో మూడు క్యాంటీన్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. మరో 8 క్యాంటీన్లు జిడబ్ల్యుఎంసి పరిధిలో ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. నగరాభివృద్ధికి సహకారం అందిస్తున్న హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డా.సత్యశారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో పాటు న్యాయ మూర్తులు, పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొటర్లు గుండు చందన పూర్ణచందర్, అరుణ విక్టర్, అదనపు కమిషనర్ సిహెచ్.రాజేంద్ర రెడ్డి, ఎస్ఈలు రాజేష్, బయాలజిస్టు మాధవ రెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన మేయర్

## సామాజిక న్యాయం, సమాన అవకాశాలే లక్ష్యం

## నగర మేయర్‌గుండు సుధారాణి







# ప్రజాపాలన దినోత్సవ పతాకావిష్కరణ

రఘునాథపాలెం సెప్టెంబర్ 17, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవ కార్యాక్రమాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం నందు పతాకావిష్కరణ చేశారు. జిల్లా మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రఘునాథపాలెం మండల ప్రత్యేక అధికారి మహ్మది కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాదినుండి ప్రతి ఏటా ఆనవాయితీగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి. అశోక్‌కుమార్ ,మండల పరిషత్ పర్యవేక్షకులు దగ్గుల సుధాకర్‌రెడ్డి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం ఆవాస్‌యోజనకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం

జనగామ టౌన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: ప్రధానమంత్రి ఆవాస్‌యోజన -అర్బన్ 2.0 కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో మంగళవారం మధ్యాహ్నం ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో రూ.10లక్షల కోట్లతో కోటి పట్టణ గృహాలను నిర్మించేందుకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భారతదేశం ముందంజలో ఉందని, పట్టణంలో నివసించే పేదలకు, మధ్యతరగతి ప్రజలకు బాసటగా నిలిచేందుకే ఈ పథకంప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జనగామ హౌసింగ్ ఈఈ దామోదర్‌రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పీడీ హర్షవర్ధన్, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ పిన్నవారి వీధిలో గణేష్ నవరాత్రి సందర్భంగా అయోధ్యరామ మందిరం భారీ సెట్టింగ్‌లో ప్రతిష్టించిన బాల రాముని విగ్రహం వద్ద మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రామిని సుమన్, బిజెపి సీనియర్ నాయకులు బాకం హరిశంకర్, ఎరుకల రఘునాథ రెడ్డి, బైరి శ్యామ్ సుందర్, గోవింద్ సింగ్, అపురూప సాయి, కొత్తపల్లి రాజేష్, నోముల రతన్, రాజేష్, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాల అమలులో దేశానికే ఆదర్శం తెలంగాణ





## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

## ప్రజలకు చేరువగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం జనగామ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ముందుగా అమరవీరుల స్థూపంవద్ద అంజలి ఘటించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు సమర్పించిన అనంతరం ముఖ్య అతిథి బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సెప్టెంబరు 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 76సంవత్సరాలు పూర్తిచేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందున ఈ రోజును జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఈరోజున సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు అని, స్వతంత్ర భారతావనిలో అరవైఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారు. ఆనాడు పాలకుర్తి బిడ్డ చాకలి ఐలమ్మ భూస్వాములను, నిజాంలను ఎదురించి కొండా లక్ష్మణ్‌బాపూజీ సహకారంతో కోర్టులో గెలిచిందన్నారు. ఈ పోరాటంలో మొదట ప్రాణాలు అర్పించింది కడవెండికి చెందిన దొడ్డికొమురయ్య, దేశ్‌ముఖ్‌ను ఎదురించి కోర్టుకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కామారెడ్డిగూడెం బిడ్డ బందగీ అన్నారు. నాటి పోరాటంలో బైరాన్‌పల్లి, ఖిలాషాపురం, కూటిగల్,తొర్రూరు, అమ్మాపురం తదితర గ్రామాలు నిజాం నిరంకుశత్వానికి బలైన గ్రామాలేనన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల వంటి అనేక గ్రామాలు పోరాటంలో పాల్గొని వేలాదిమంది అమరులయ్యారన్నారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో విద్యుత్, నీటిపారుదల, వ్యవసాయ, పరిశ్రమలు, ఉద్యోగ కల్పన అభివృద్ధి సంక్షేమంతోపాటు ఐటీ నుంచి అగ్రికల్చర్ వరకు అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందని, అనతికాలంలోనే సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమంకోసం జిల్లాలో అమలు చేస్తున్న ప్రజాపాలన లో మొత్తం 15ప్రజాపాలన సేవాకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహాలక్ష్మీ పథకం అమలులో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రూ.500లకే వంటగ్యాస్ సరఫరా తో ప్రభుత్వం రూ.3.87కోట్ల సబ్సిడీ అందించిందన్నారు. అదేవిధంగా గృహజ్యోతిపథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ , ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలను వివరించారు. నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమంపైనే దృష్టిపెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి రైతులకు భరోసా కల్పించామని తెలియచేశారు. అనంతరం మైత్రేయ కళాక్షేత్రం, జనగామ చినానరులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ధర్మకంచ జడ్పీహెచ్ఎస్ జనగామ జడ్పీహెచ్ఎస్ (బాలికలు) పెంబర్తి ఎంజెపీటీ(బాలికలు) దేశభక్తి గేయాల నృత్యాలు సభికులను అలరించాయి. తరిగొప్పుల మండలానికి చెందిన జాటోతు వీరయ్య విద్యుత్‌షాక్‌తో మరణించగా అతడి కుటుంబానికి రూ.2లక్షల విలువైన చెక్కును అందించడమే కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.4లక్షల విలువైన చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో వేడుకలు ముగిసాయి. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మృతికి నివాళులకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దంపతులు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, సెప్టెంబర్ 17,(ప్రభాతవార్త): సత్తుపల్లి మండలం, బుగ్గపాడు గ్రామానికి చెందిన మడిపల్లి జితేందర్ కుమార్ 4వ తరగతి, పామర్తి శషాంక్ గౌడ్ 3వ తరగతి చదువుతున్న విద్యార్థులు గ్రామ సమీపంలోని సీతారామ ప్రాజెక్ట కాలువలో పడి సోమవారం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ విజయ్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు మంగళవారం బుగ్గపాడు గ్రామంలోని వారి స్వగృహాలకు వెళ్లి విద్యార్థుల మృతదేహాలను సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మృతి చెందిన విషయం తల్లిదండ్రులు పామర్తి కిషోర్, మడిపల్లి శ్రీనివాసరావులను అడిగి తెలుసుకున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన



ఈ విద్యార్థులు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తీరు పలువురిని కంట తడి పెట్టించింది. నిరుపేద కుటుంబాలు కావడంతో గ్రామస్తులు సీతారామ ప్రాజెక్ట కాలువ కాంట్రాక్టర్ ప్రసాద్ అండ్ కో కంపెనీ వద్ద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టడం జరిగింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దంపతులు దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామస్తుల ఆందోళన తీవ్ర తరం కాకుండానే కాంట్రాక్టర్‌తో మాట్లాడి బాధిత కుటుంబాలకు సహాయార్థం కుటుంబానికి రూ. 1 లక్ష చొప్పున సహాయాన్ని ఇప్పించడం జరిగింది. అదే విధంగా మంగళవారం మృతుల తల్లిదండ్రులను



పరామర్శించి ఎమ్మెల్యే డా. రాఘమయి, కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌లు ఆ కుటుంబాలకు తమ వంతుగా కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం విద్యార్థులు గ్రామ సమీపంలోని సీతారామ ప్రాజెక్ట కాలువను పరిశీలన చేశారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, వెల్ది జగన్మోహన్‌రావు, పింగలి శామ్యూల్, కమల్ పాషా తదితరులు వారి వెంట ఉన్నారు.

# ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కేసులో వ్యక్తికి జరిమానా

కొత్తగూడెం లీగల్, - (ప్రభాతవార్త): ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్‌సాయిశ్రీ తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి. కొత్తగూడెం గాజులరాజం బస్తీకి చెందిన అబ్దుల్ మాలిక్ కూలీలైన్‌కు చెందిన షామాను ప్రేమించి గర్భవతిని చేసిన తర్వాత వివాహానికి నిరాకరించాడు. దీంతో ఆమె అతని కుటుంబ సభ్యులకు చెప్పగా వారు డెలివరీ తర్వాత చూస్తామని చెప్పి తర్వాత నిరాకరించడంతో 2012 ఏప్రిల్ 5న త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కోర్టులో ఏడుగురు సాక్షుల విచారణ అనంతరం అబ్దుల్ మాలిక్‌పై నేరం రుజువు కాగా రూ.5 వేలు జరిమానా, రెండు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

**- అసలు వ్యక్తికి బదులు నకిలీ వ్యక్తి పరీక్ష రాసిన కేసులో యువతికి జైలు శిక్ష**

అసలుకు బదులు నకిలీ వ్యక్తి పదో తరగతి పరీక్షలు రాసిన కేసులో యువతికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కే.సాయిశ్రీ తీర్పు చెప్పారు. పట్టణానికి చెందిన రాంనగర్‌లోని ఎస్ఆర్ డీజీ స్కూల్‌లో పదోతరగతి పరీక్షల సమయంలో చీఫ్ పరీక్షల విభాగం అధికారిగా షాహీజీబాబు వ్యవహరించారు. అనుమానం వచ్చి పరీక్షా కేంద్రంలో రావబంటి శేషమణికి బదులు అనూష అనే మైనర్ పరీక్ష రాస్తున్నట్లు గుర్తించి నిలదీయగా ఆమె నేరం ఒప్పుకుంది. దీంతో షాహీజీబాబు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. శేషమణిపై నేరం రుజువు కావడంతో ఏపీ పబ్లిక్ ఎగ్జామ్స్ ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్, అన్ ఫెయిర్ మీన్స్ యాక్ట ప్రకారం మూడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించారు.

# స్కూల్ పిల్లల ఆటోను ఢీ కొన్న కారు-ఒకరు మృతి

## ఆరుగురికి తీవ్ర గాయాలు

ములకలపల్లి, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త): మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ శివారులో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పూసుగూడెం వెళ్తున్న స్కూల్ పిల్లల ఆటోను ములకలపల్లి నుండి పాల్వంచ వెళ్తున్న కారు వేగంగా ఢీ కొట్టింది. దీంతో ఆటో సమీపంలో రోడ్డు కిందకు దూసుకువెళ్లింది. కారు వేగంగా ఢీ కొనడంతో ఆటో నుజ్జు నుజ్జు









పుల్లారావు మరియు ఆర్ఐలు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. అదే బయలు దేరిన విద్యార్థులు గాయాలతో, రక్తపు మరకలతో కనిపించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు













కాగా రచ్చ ఈశ్వర్(11) అక్కడి కక్కడే మృతి చెందగా ఆటో డ్రైవర్ అటికేటి ప్రవీణ్‌తో పాటు మరో ఐదుగురు విద్యార్థులు అటికేటి తేజాక్షిత్, అటికేటి సాత్విక, కుంజ మోక్షిత్, రచ్చ యశ్వంత్, ఊట్ల జ్ఞాన చరితలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న తహశీల్దార్ విధంగా పాల్వంచ సిఐ వినయ్‌కుమార్ ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతుడు ఈశ్వర్ తండ్రి రచ్చ ఉపేందర్ పూసుగూడెంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. కొడుకు మృతితో ఆ గ్రామంలో విషాదం అలముకుంది. అదే విధంగా అప్పటి వరకూ ఆడుకుంటూ పాడుకుంటూ పాఠశాలకు అయ్యారు. ప్రమాదం జరిగిన తీరు కూడా పులువురిని కలిచివేసింది. అయితే కార్ డ్రైవర్ మద్యంలో డ్రైవ్ చేస్తున్నట్లు తెలుస్తుండగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కార్ డ్రైవర్‌ను పాల్వంచ స్టేషన్ తరలించారు పోలీసులు.

# పశువులకు లింగ నిర్ధారణ వీర్య పరీక్షలు చేయించండి

తల్లాడ, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త): పశువులను పరీక్షించి గర్భకోశ వ్యాధులకు చికిత్స అందిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ నిస్సి జాయిస్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం పినపాక గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో 25 పశువులను పరీక్షించి గర్భకోశ వ్యాధులకు సంబంధించి చికిత్స అందజేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణా ధికారి డాక్టర్ కె. కిషోర్ లింగ నిర్ధారణ వీర్యం వలన పుట్టిన ఆవుదూడలను పరీక్షించి, వాటి పుట్టుకను నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు, సూపర్‌వైజర్ టి. నాగభూషణం, సత్యనారాయణ, జి. రమేష్, ఆర్. లక్ష్మణరావు, ఎన్. వెంకటేశ్వర్లు, సిబ్బంది నాగరాజు, చొక్కారావు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ట్రాక్టర్ మెకానిక్ నాగేశ్వరరావు ఆత్మహత్య

నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త): అనాసాగరం గ్రామంకు చెందిన ట్రాక్టర్ మెకానిక్ వంతంగి నాగేశ్వరరావు (30) మంగళవారం ఖమ్మం లోని హస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు చెప్పారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో సోమవారం వంతంగి నాగేశ్వరరావు గడ్డి మందు త్రాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడని వారు చెప్పారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స కోసం నాగేశ్వరరావును ఖమ్మం లోని హస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారు చెప్పారు. మృతుడు నాగేశ్వరరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు వంతంగి నాగేశ్వరరావు ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



# రైతుల పోరాటానికి సిపిఎం మద్దతు



తల్లాడ, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త): రైతాంగ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో స్వామినాధన్ సిఫారసులు అమలుచేసేంత వరకు రైతుల పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. మండల పరిధిలోని కుర్నవల్లి సిపిఎం శాఖ మహా సభ దోకుపర్తి అచ్యుతయ్య నగర్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ అత్యంత కీలకమైన మహాసభలో భవిష్యత్తు పోరాటాలు రూపొందించుకుని గ్రామ స్థాయిలో బలోపేతం కోసం కార్యక్రమాలు రూపొందించుకుని పనిచేస్తారని అన్నారు. ఈ సందర్భంగా శాఖ నూతన కార్యదర్శిగా కట్టా దర్గయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సభలో జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, తాతా భాస్కరరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, ఐలూరి రామిరెడ్డి, దూళ్ళ జనార్ధన్, పామర్తి సత్యం, ఐలూరి వెంకట కేశిరెడ్డి, ఐలూరి సత్యనారాయణరెడ్డి, ఐలూరి కోటిరెడ్డి, తెనాలి కృష్ణమ్మ, ఈలపోలు లక్ష్మీనారాయణ, బొగ్గుల లింగారెడ్డి, ఐలూరి ఆదినారాయణరెడ్డి, ఐలూరి పెద్ద సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఆర్‌బి యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ వేడుకలు



తల్లాడ, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త): మండల కేంద్రమైన తల్లాడలో మల్లారం వెళ్ళే రహదారిలో వైఆర్‌బి గణేష్ యూత్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగానిర్వాహకులు పస్తం గురుస్వామి, నీలాద్రి ఆలయ డైరెక్టర్ బొడ్డు రామ్‌లక్ష్మణ్‌తో పాటు యూత్ కమిటి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటి అధ్యక్షులు పస్తం మద్దిరామయ్య, మొక్కా నవీన్, కుసుమరాజు అశోక్, మొక్క ఉపేంద్ర, గుండ్ల నాగరాజు, గుండ్ల సురేష్, మొక్క సైదులు తదితరులు పాల్గొన్నారు.




## సాయుధ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలు

### -సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భూమి కోసం భుక్తి కోసం వెట్టికిరి విముక్తి కోసం సాగిన రైతాంగ సాయుధ పోరాట చరిత్ర స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ విలీన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యాలయం ముందు అరుణపతాకాన్ని ఎగురవేసి అమరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ .. దొరలు, భూస్వాములు, పెత్తందార్లు, రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వీరోచితంగా సాగిందన్నారు. ఆనాటి పోరులో ఎందరో అమరులయ్యారని, వారి త్యాగాల ఫలితాలు నేటి తరాలు అనుభవిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వాలు తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ఈ పోరాటాన్ని హిందూ ముస్లీం పోరాటంగా చిత్రీకరించి చరిత్రను తప్పుదోవ పట్టిస్తున్నారని, రైతాంగ పోరాటానికి ఏ మాత్రం సంబంధం లేని వారు నేడు మాట్లాడడంసిగ్గు చేటని మండిపడ్డారు చరిత్రహీనులకు కాలమే తగిన సమయాన బుద్ధి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మీసాల భాస్కర్‌రావు, మారెడ్డి శివాజీ, సీతారామరాజు, సాధనపల్లి సతీష్, చిట్టిపోతుల కృష్ణయ్య, కొక్కిరేణి అశోక్‌కుమార్, కంభంమెట్టు శ్రీనివాస్, కవిటపు మహేష్, నూప రాము, దబ్బా శంకర్, నూప పున్నారావు, రూపా, వీరస్వామి, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం, భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక బస్టాండ్ సెంటర్ నందు జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ఉద్యమంలో అమరులైన నాయకులకు నివాళులు అర్పించారు. అనంతరం నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా స్థానిక దివ్యాంగుల పాఠశాలలోని పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, బోడ సత్యనారాయణ, ఆవుల సుబ్బారావు, నాగబాబు పాల్గొన్నారు.

## కంటి చూపు కోల్పోయిన ఆటోడ్రైవర్‌కు ఆర్థిక సహాయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీకు చెందిన పాలిశెట్టి సురేష్ అనే ఆటోడ్రైవర్‌కు అనారోగ్యం కారణంగా ఆరోగ్య పరిస్థితి క్షీణించి రెండు కళ్లు కనపడకుండా దెబ్బతిన్నాయి. దీంతో సురేష్ ఇంటికే పరిమితం కావడంతో కుటుంబపోషణ కష్టమైన తరుణంలో విషయం తెలుసుకున్న ఆటో జేఏసీ మర్మం శంకర్, కాకాని సురేష్‌లు ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా వైద్య సహాయం కోసం డా.శివరామకృష్ణప్రసాద్‌కు విషయం తెలుపగా సానుకూలంగా స్పందించి సహాయం చేస్తానని ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఆటో యూనియన్ జేఏసీ, డా.శివరామకృష్ణప్రసాద్‌లు కలిసి 75 కేజీల బియ్యం, రూ.6వేల ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీ.వీ.రామిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటా

### -ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వాగ్దానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా భద్రాచలం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ప్రజల వద్దకు పాలన గత ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజా సమస్యలకు దూరంగా ఉండి పరిపాలించిన నాయకుల్లా కాకుండా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్తానని వాగ్దానం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, చుక్కా సుధాకర్, మామిడి పుల్లారావు, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి రామకృష్ణ, చెగొండి శ్రీనివాస్, కాపుల శ్రీను, ఒగ్గె రమణ, రాయల శ్రీను, యూత్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను, పుల్లగిరి నాగేంద్ర, కల్లూరి భాను, మహిళ నాయకురాలు జస్టి గంగాభారతి, కేతినేని లలిత, మానే కమల, ఒగ్గె అనురాధ, శారద, రసూల్ బీ తదితరులు పాల్గొన్నారు.

## సృష్టికి మూలం విశ్వకర్మ

### -భద్రాద్రిలో ఘనంగా విశ్వకర్మజయంతి వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భగవాన్ శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో విశ్వకర్మ వేదిక భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ జెండాను తామరపల్లి చక్రపాణిచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహదేవ సత్యనారాయణచారి, విజ్జగిరి రామాచారిలు మాట్లాడుతూ .. సృష్టికి మూలం విశ్వకర్మ అని ఉద్ఘాటించారు. విశ్వకర్మ వారి ఐదుగురు కుమారులు ఐదు వృత్తులుగా ఉండి సృష్టి నిర్మాణానికి మానవ మనుగడకు కావాల్సినటువంటి సంపదను సృష్టించిన భగవంతుడు విశ్వకర్మ అని అన్నారు. శ్రీ భగవాన్ విరాట్ విశ్వకర్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిసాక్షి రామాచారి, అకోజు సునీల్‌కుమార్, చలపాక మధు, అనసూరి చలపతిరావు, మొబగాపు ఆనంద్, వీరండి బ్రహ్మాచారి, తాతోలు దుర్గాచారి, పూసాల శ్రీనివాస్‌చారి, దురిశెట్టి రామాచారి, రావులోజు రాజేశ్వరచారి, పొన్నాడ బ్రహ్మాచారి, గాళ్ల బ్రహ్మాచారి, అకోజు పృథ్వి, బొల్లోజు జగన్మోహనాచారి, మొబగాపు నవీన్, ఈశ్వర్, తిప్పర్తి అనిల్‌చారి, వరకుకం వినోద్‌చారి, ఆలేటి మహేష్‌చారి, పగడ సురేష్‌చారి, కోటోజు రమేష్‌చారి, కోకిరాల రవికుమార్ తదితరులు ఉన్నారు.

## దుమ్ముగూడెంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం మంగళవారం దుమ్ముగూడెం మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ ఎం.అశోక్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి డీ.మణెమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల, నర్సాపురం, దుమ్ముగూడెం పీహెచ్‌సీలలో, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణం ఏఎంసీ కాలనీకు చెందిన కొంగ సుధీర్ అనే 28 సంవత్సరాలు గల యువకుడు అదృశ్యమయ్యాడు. ఇతను పట్టణంలోని గోపి గ్రాఫిక్స్ నందు స్టికరింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి 9.30 నిమిషాల నుంచి సుధీర్ ఆచూకీ లభించడం లేదని కుటుంబసభ్యులకు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి నుంచి వెళ్లేటప్పుడు రెడ్ కలర్ టీషర్ట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. దీంతో పట్టణ ఎస్సై విజయలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుధీర్ ఆచూకీ తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని మంగళవారం ఒక ప్రకటన ద్వారా ప్రజలను కోరారు.

## గణనాథుని ముంగిట్లో దీపోత్సవం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::



నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలోని సేవాలాల్ గుడి వద్ద ఏర్పాటు చేసిన శ్రీవరసిద్ధి వినాయక స్వామి మండపం వద్ద దీపాలంకరణ చేశారు. శివలింగ రూపంలో స్వస్తిక్ రూపంలో ఓంకార రూపంలో దీపాలు అలంకరణ చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరికి సీపీయం ఘననివాళి

చర్ల, ప్రభాతవార్త :




అనారోగ్యంకు గురి మృతువుతో పోరాడుతూ ఇటీవల తుదిశ్వాస విడిచిన సీపీయం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘననివాళులు అర్పించారు. ముందుగా సీతారాం చిత్రపటానికి చింతూరు వెంకట్రావు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, మంచి ఉపన్యాసకుడు, జాతీయ, అంతర్జాతీయ, రాజకీయ, ఆర్థిక విషయాలపై మంచి పట్టు ఉన్న నేతగా, కాలమిస్టుగా సీతారాం ఏచూరి గుర్తింపు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో సీపీయం మండల కార్యదర్శి మచ్చా రామారావు, కారం నరేష్, తాటి నాగమణి, శ్యామల కాంతారావు, భద్రకేళి, గుర్రం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలంలో ఆదివాసి మహిళపై అత్యాచార ఘటనకు పాల్పడిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఆదివాసీ మహిళా నాయకులు మంగళవారం లక్ష్మీనగరం గ్రామంలో మానవహారం చేపట్టారు. అనంతరం దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్, సీఐ అశోక్‌బాబులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. ఆదివాసీ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన సంఘటనపై నిందితుడిని ఉరి తీయాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసీ ఆడబిడ్డలకు రక్షణ కరువైందని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘ నాయకులు కొమరం దామోదర్‌రావు, సోందె మల్లుదొర, కణితి రాముడు, కారం గోపాల్‌రావు, మట్టా నర్సింహారావు, వాగె రాజేశ్వరి, పొడియం వెంకటరమణ, రేసులక్ష్మి, పూనెం కనకదుర్గ, మిడియం జయ, వాగె రామలక్ష్మి, సురేష్, కన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీస్థాయి బాడీబిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు



*కొత్తగూడెం, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

కంపెనీ స్థాయి బాడీబిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలను జీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్ ప్రారంభించారు. స్థానిక సీఈఆర్ క్లబ్‌లో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో 11 ఏరియాల నుంచి 6 జట్లు పాల్గొన్న కంపెనీ స్థాయి పోటీలకు జీఎం సెక్యూరిటీ కే.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడల్లో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఉద్యోగులు తమతమ పనులను నిర్వహిస్తూనే క్రీడల్లో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు రెండూ కూడా సమానం అని అందరూ కూడా ఉత్సాహంగా బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జాగ్రత్తలు తీసుకుంటూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎం సెక్యూరిటీ కే.శ్రీనివాసరావు, గుర్తింపు సంఘం నుంచి రమణమూర్తి, పీతాంబరం, విజయభాస్కర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను అభినందించిన కొత్వాల



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి కొత్తగూడెంలో వ్యవసాయ సాంకేతిక ప్రదర్శన ఏర్పాటు చేసిన కలెక్టర్‌ను డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు. రైతులకు వ్యవసాయంలో మెళకువలకు తెలియజేసేందుకు రాష్ట్ర మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు కొత్తగూడెంలో వ్యవసాయ సాంకేతిక ప్రదర్శన చేపట్టడంలో చొరవ చూపి సఫలీకృతులైన కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. శాలువ కప్పి సత్కరించి అభినందనలు తెలియజేశారు. గట్టి బందోబస్తు నిర్వహించిన ఎస్పీ రోహిత్‌రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండె వీరహన్మంతరావు, జగన్, పలివెల సాంబశివరావు, నాగ సీతారాములు, విజయబాయి, వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారిలు పాల్గొన్నారు.

## హెడ్డాఫీస్‌లో ప్రజాపాలన దినోత్సవం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీఎం సీపీపీ జక్కం రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, గుర్తింపు సంఘం నుంచి ఎస్వీ రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పోరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, కార్పోరేట్ సీఎంవోఏఐ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేట్‌లోని వివిధ విభాగాల జీఎంలు పాల్గొన్నారు.

## జేవీఆర్‌వోసీలో విశ్వకర్మ జయంతి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

జేవీఆర్‌వోసీలో విశ్వకర్మ జయంతిని జాతీయ కార్మిక దినోత్సవాన్ని బీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హెడ్ ఓవర్‌మెన్‌లు బీఎంఎస్‌లో చేరారు. కొత్తగూడెం రీజియన్‌లో బీఎంఎస్ జెండాలను ఎగురవేశారు. వివిధ ఏరియాలో పెద్ద ఎత్తున కార్మికులు భగవాన్ విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవ్ నాయక్, చాట్ల అశోక్, పవన్‌కుమార్, వినయ్, కృష్ణారెడ్డి, ఊట్ల గణేష్, మొగిలిపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేస్తున్న నాయకులు



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

బూడిదగడ్డలోని స్నేహలత సంధ్యలత అనాథ శరణాలయంలో ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆకుల నాగేశ్వరరావు గౌడ్, తిమ్మిరి నరేంద్రబాబు, బానోత్ విజయలక్ష్మి, పిల్లి రాజేశ్వరరావు, రాయుడు నాగేశ్వరరావు, యల్దండి పూర్ణచందర్‌రావు, వీరగోని వెంకటరమణ, గుమలాపురం సత్యనారాయణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం



*రుద్రంపూర్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

రామవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జానీపాషా, హుస్సేన్, హరిసింగ్, సత్యరాజ్, జెట్టి మోహన్, పేంటిరెడ్డి శ్రీను, మల్లారపు కొమరయ్య, శ్రీనివాస్ నాయక్, మూడ్ మోహన్, గట్టు కుమార్, ఆయూబ్, ప్రమోద్, శివ, శ్యాం, శ్రీనివాస్, సతీస్, సమ్మయ్య, రెహమాన్‌లు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రామలక్ష్మణ్ మృతి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*



సీనియర్ కాంగ్రెస్ నేత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తి గుడివాడ రామలక్ష్మణ్ అని ఆయన మిత్రుడు మల్లెల రామనాథం తెలిపారు. గుండెపోటుతో మంగళవారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రామలక్ష్మణ్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన మరణం అత్యంత బాధాకరమని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## సింగరేణిలో స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ప్రారంభం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*



సింగరేణిలో స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. పరిసరాల పరిశుభ్రం చేయడంలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని జీఎం జక్కం రమేష్ అన్నారు. అక్టోబర్ 2 నుంచి 31వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహించబోయే స్పెసల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమం కోసం ముందస్తు ప్రణాళికలో భాగంగా ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎంలు రవికుమార్, సీఎంవోఏఐ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మన కలప రాజులు పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*



జిల్లా స్థాయి వ్యవసాయ ఎగ్జిబిషన్‌ను మంత్రి తుమ్మల నాగేవ్వరరావు, కలెక్టర్ పాటిల్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణల చేతుల మీదుగా మన కలప రాజులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రజియా, లలిత, సరస్వతి, సౌమ్య, మనోజ్‌కుమార్, రవితేజ, రాజు, గఫూర్లు పాల్గొన్నారు.




### చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్


## ఘనంగా వినాయక నిమజ్జన ఊరేగింపు

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*



మండలంలో తొమ్మిది రోజుల పాటు కొలువుదీరిన వినాయకుడి నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ పాల్గొని గణనాథులకు చివరి రోజు పూజలు చేశారు. అనంతరం ఊరేగింపులో పాల్గొని అందరితో కలిసి గణపయ్యను సాగనంపారు.

## చాతకొండ బెటాలియన్‌లో ప్రజాపాలన దినోత్సవం



*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని అడిషనల్ కమాండెంట్ అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసరావు, ఆర్ఐ జిఈవీ రామారావు, ఆర్ఎస్సైలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండాకు అవమానం

### - తలకిందులుగా ఎగురవేసిన ఉపాధ్యాయులు

*జూలూరుపాడు, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*



ప్రజాపాలనే దినోత్సవం సందర్భంగా మంగళవారం జూలూరుపాడు మండలంలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. రామచంద్రాపురం ఎంపీపీ పాఠశాలలో ప్రాజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థుల సమక్షంలో ఉపాధ్యాయులు తలకిందులుగా జెండా ఎగురవేశారు. ఈ విషయం ఉపాధ్యాయుల దృష్టికి వెళ్లినప్పటికీ జెండాను సరిచేసే ప్రయత్నం చేయలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మండలంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

*జూలూరుపాడు, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

ప్రజాపాలన దినోత్సవ వేడుకలు జూలూరుపాడు మండలంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల వదనద త్రివర్ణ పతాకాలను అధికారులు ఎగురవేశారు. ఎంపీపీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి రుక్మిణిదేవి, సహకార సంఘం కార్యాలయం వదనద చైర్మన్ చీమలపాటి బిక్షం, పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిస్కరించారు. నిజాం పాలన నుంచి తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా దాస్య విముక్తి పొంది స్వేచ్ఛా పాలన దిశగా తెలంగాణ ఏర్పడి భారతదేశంలో అంతర్భాగమైన రోజులు తెలంగాణ రాష్ట్ర ప్రరభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, పర్యవేక్షకులు తాళ్లూరి రవి, ఎంపీవో తులసీరాం, పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగన్నాథపురంలో పడకేసిన పారిశుద్ధ్యం!!

**15రోజులుగా పత్తాలేని చెత్త ట్రాక్టర్**
**గృహాల్లో పేరుకుపోయిన చెత్త బస్తాలు**
**ఈగలు, దోమలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

*ములకలపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో పారిశుద్ధ్యం అద్వానంగా తయారైంది. పంచాయతీలో ఎక్కడ చూసిన చెత్త బస్తాలు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి వీధుల్లో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. దీంతో అటుగా వెళ్ళాలన్నా, వీధుల్లో తిరగాలన్న ముక్కు మూసుకోవాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. పేరుకుపోయిన చెత్తకుప్పల వద్ద ఈగలు, దోమలకు నిలయంగా మారడంతో పంచాయతీలో ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారింది. గత 15 రోజులుగా చెత్త ట్రాక్టర్ అడ్రస్ లేకుండా పోయినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రతీరోజు చెత్తను తీసుకువెళ్ళవల్సి ఉండగా 15 రోజులుగా రాకపోవడంతో చెత్త కుప్పలుగా పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వెద్దజల్లుతున్నాయని, దోమలతో విషజ్వరాలు విజృంభిస్తున్నాయని వాపోతున్నారు. ఇదిలా ఉంచితే ఇటీవల కురిసన వర్షాలతో ఒకపక్క





దిగువ ప్రాంతాల్లో మురికి నీరు నిలిచిపోయి ఒకపక్క అద్వానంగా ఉండగా, చెత్త కుప్పలు తడిసి మరింత అద్వానంగా తయారయ్యాయి. జగన్నాథపురం వాసులు పంచాయతీ కార్మికులు కాన రాకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వానలు మొదలైనప్పటి నుండి చెత్త చెదారం ఎక్కడ పడితే అక్కడకు కొట్టుకు రావడం, వాటిని తొలగించే వారు కరువవ్వడంతో గ్రామ వాసులు తీవ్ర ఇబ ్బందులు పడుతున్నారు. చెత్తా చెదారాల్లో విషపురుగులు పేరుకుపోయి గృహాల్లోకి చేరే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఒకపక్క వైరల్ ఫీవర్ బాధితుల సంఖ్య పెరుగుతుంది. గత కొన్ని రోజులుగా అనేక మంది విష జ్వరాలతో ఇబ ్బందులు పడుతున్నారు. ఓ పక్క రోగాలు, మరో పక్క మురికి కూపాల్ని తలపిస్తున్న చెత్త కుప్పలు, దోమల విజృంభనతో జనం బంబెలెత్తిపోతున్నారు.

**పట్టించుకోని అధికారులు:**

జగన్నాథపురం గ్రామంలో వీధులు చెత్తకుప్పలతో దర్శన మివ్వడం, దుర్వాసన, దుర్గంధంతో ముక్కు మూసుకోవాల్సి వస్తున్న నేపథ్యంలో అధికారులు పట్టించుకోక పోవడంపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడం, పంచాయతీలకు ప్రత్యేక అధికారులను కేటాయించడం జరిగింది. అయితే ప్రత్యేక అధికారులు పంచాయతీలను సందర్శించడం లేదని దీని వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

ఇప్పటికైనా జగన్నాథపురం గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యంపై అధికార యంత్రాంగం దృష్టి సారించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని, ప్రజా రోగ్యం కాపాడాలని పలువురు ముక్త కంఠంతో కోరుతున్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది ఎర్రజెండానే



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

మట్టి మనుషులను పోరాట యోధులుగా మార్చింది కమ్యూనిస్టుల ఎర్రజెండానే అని, కమ్యూనిస్టులతో మమేకమై నాటి మట్టి మనుషులు సాగించిన వీరోచిత పోరాట ఫలితమే నేటి ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. 76వ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం నేటికీ ప్రజలకు స్పూర్తినిస్తోందని, దున్నేవాడికే భూమి నినాదం దేశవ్యాప్తం చేసిందని కొనియాడారు. తెలంగాణ విముక్తి పోరాటం ప్రపంచ ప్రరజా ఉద్యమాలకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్, సారయ్య, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మంటపాలను దర్శించుకున్న నయీంఖురేషి



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

వినాయక చవితి పురస్కరించుకొని పట్టణంలో ఏర్పాటు చేసిన గణేష్ మంటపాలను రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు నయీంఖురేషి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ రాందాస్ నాయక్, మాలోత్ మురళి, జమాల్, లఖ్యా, వెంకన్న, ఫయాజుద్దీన్, కల్యాణ్, పొన్నం, అడ్వకేట్ రజాక్‌లు పాల్గొన్నారు.

## రామలక్ష్మణుడి మృతికి ఎమ్మెల్యే సంతాపం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

తెలంగాణ తొలితరం, మలితరం ఉద్యమ కారుడు, కొత్తగూడెం పట్టణానికి చెందిన రామలక్ష్మణుడి మృతి పట్ల ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో రామలక్ష్మణుడి ప్రధాన పాత్ర పోషించి అన్ని వర్గాల ప్రజలను ఉద్యమాలవైపు నడిపించిన మహా నాయకుడని, రాజకీయ నాయకుడిగా ఆదర్శంతమైన జీవితం గడిపాడని కొనియాడారు.

### చంద్రుగొండ బస్టాండ్ అభివృద్ధికి రూ.11.50 లక్షలు మంజూరు

*చంద్రుగొండ, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ బస్టాండ్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని డిపో మేనేజర్ దేవందర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం డీఎం బస్టాండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ... బస్టాండ్ చుట్టూ ప్రహరీగోడ నిర్మాణానికి రూ.7 లక్షలు, భవనానికి మరమ్మతులతో పాటు మౌలిక వసతుల కల్పనకు రూ.4.50 లక్షలు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించి సకాలంలో పనులు పూర్తి చేస్తామని వివరించారు.

## మురుగు కాలువ పనులు ప్రారంభం



*చంద్రుగొండ, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

మండలంలో మంగళవారం మురుగు కాలువ పనులు ప్రారంభమయ్యాయి. చంద్రుగొండ నుంచి లంకలవాగు వరకు రావిచెట్టు బజార్ నుంచి బెండాలపాడు వెళ్లే రహదారి వరకు నిర్మించ తలపెట్టిన మురుగు కాలువ పనులు జరుగుతున్నాయి. మురుగు కాలువ నిర్మాణానికి రూ.3.12 కోట్లు మంజూరయ్యాయి. రహదారి మధ్య నుంచి ఇరువైపులా 28 అడుగుల్లో మురుగు కాలువ నిర్మాణం చేపట్టనున్నట్లు రోడ్లు భవనాల శాఖ ఏఈ లఖన్ నాయక్ చెప్పారు.

## ఇసుకను సీజ్ చేసిన తహశీల్దార్ పుల్లారావు

*ములకలపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*



అక్రమంగా నిల్వచేస్తున్న ఇసుకను తహశీల్దార్ పుల్లారావు మంగళవారం పట్టుకోవడం జరిగింది. మండల పరిధిలోని సత్యంపేటలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను నిల్వచేస్తుంగా సుమారు 6 ట్రక్కుల ఇసుకను తహశీల్దార్ పట్టుకొని సీజ్ చేశారు. అనంతరం సీజ్ చేసిన ఇసుకను తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు.

## విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడపై కేసు నమోదు

*ములకలపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గుట్టగూడెం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థిని పట్ల ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాస్ అసభ్యకరంగా వ్యవహరిస్తుండటంతో విషయం తెలుసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్ళి ఉపాధ్యాయుడ్ని మంగళవారం నిలదీశారు. చిన్నారి పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్‌హెచ్‌ఓ లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలల్లోని సెడిమెంటేషన్ ప్లాంట్లను పరిశీలించిన సైంటిస్టు



*చంద్రుగొండ, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన సెడిమెంటేషన్ వాటర్ ప్లాంట్లను మంగళవారం అంతర్జాతీయ శాస్త్రేత్త డాక్టర్ సాయి భాస్కర్‌రెడ్డి పరిశీలించారు. కన్సల్టెంట్ కేసు స్టడీలో భాగంగా తుంగారం, టేకులబంజర్ పాఠశాలలోని వాటర్ పాలనంట్లు, వాటిలో అమర్చిన ఫిల్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో బోరు నీరుతో పాటు ఫిల్టర్ నీరు తాగించి ఆ రెండిట్లో ఏ నీరు బాగున్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాస్త్రవేత్త సాయి భాస్కర్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడతూ... ఎక్కువ మంది విద్యార్థులు సెడిమెంటేషన్ ప్లాంట్ నీరు బాగున్నాయని తెలిపారని, ఈ నివేదికను కలెక్టర్‌కు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ అధికారి సతీష్‌కుమార్, ఎంఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.,

## వినాయక చవితి పండుగ మతసామరస్యానికి ప్రతీక

*చంద్రుగొండ, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న ప్రారంభించారు. వినాయక చవితి వేడుకలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. మండలంలో వినాయక మంటపాల నిర్వాహకులు శాంతియుత వాతావరణంలో వినాయక చవితి నవరాత్రులు నిర్వహించి నిమజ్జనం కూడా భక్తిశ్రద్ధలతో పోలీసు వారి సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్సైని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, పసుమర్తి శేషగిరిరావు, పసుమర్తి కిషోర్, సంకా శంకర్, కొదుమూరి సత్యనారాయణ, కంభంపాటి ప్రభు, మహేష్, దామోదర్, కృపాకర్, సుధాకర్, ఉపేందర్, కిరణ్, సునీల్, రాంపండు, నాగేశ్వరరావు, సుగ్గల బాబు, చిలక, హరిబాబు పాల్గొన్నారు.

## మధిర చెరువు ఆధునీకీకరణకు "భట్టి" యోచన

### - ఆదేశాలతో చెరువును సందర్శించిన అధికారులు



*మధిర సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :*

మధిర పట్టణంలోన ప్రధాన చెరువును పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క యోచన చేస్తున్నారు. డిప్యూటీ సీఎం ఆదేశాలమేరకు మంగళవారం మధిర చెరువు కట్టను రాష్ట్ర నీటిపారుదల శాఖ సీఈ విద్యాసాగర్‌తో పాటు ఇరిగేషన్ డిఈ పర్యాటక శాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. కట్ట ప్రతిష్టత, విస్తరణ ఆధునీకరణకు అవసరమైన అంశాలపై చర్చించారు. 2012-13 ఆర్థిక సంవత్సరంలో నాటి డిప్యూటీ స్పీకర్ గా ఉన్న ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వం పర్యాటకశాఖ ద్వారా పెద్ద చెరువులను పర్యాటకంగా ఆధునీకరించేందుకుగాను రూ.6 కోట్లు నిధులను మంజూరు చేయడం ఆర్థిక శాఖ ద్వారా నిధుల విడుదల కూడా పూర్తయినప్పటికీ రాష్ట్ర విభజప నేపథ్యంలో ఈ నిధులను సద్వినియోగ పర్చకపోగా అభివృద్ధి పనులను తాత్సారం చేసింది. గత ప్రభుత్వ చివరి కాలంలో ఈ చెరువు కట్టను ఆధునికరించే పనులకు కార్పొరేషన్ నిధుల కింద నాలుగున్నర కోట్లను వెచ్చించి పనులు చేపట్టింది. కాగా భట్టి విక్రమార్క ఆలోచనలకు భిన్నంగా పనులు ఉండడంతో ప్రస్తుతం ఆయన ఆలోచనలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో చేపట్టాల్సిన పర్యాటక అభివృద్ధి పనులపై మరో మారు దృష్టిసారించి అధికారులకు ఆదేశాలు ఇచినట్లు సమాచారం చెరువులో హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌లో బౌద్ధుని స్తూపం లాగే ఈ ప్రాంత ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా నిర్మాణంతోపాటు బోటింగ్, రూప్‌వే బ్రిడ్జ్ లను నిర్మించే దిశగా అధికారుల నివేదికల ఆధారంగా నిధులకేటాయింపుకు భట్టిఆలోచనలు చేస్తున్నట్లు సమాచారం.

## ఆత్కూర్ లో వ్యక్తి ఆత్మహత్య

*మధిర సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :*



మధిర మండలంలోని ఆత్కూరు గ్రామంలో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక దాల్ గోపి (30) ఈ రోజు తెల్లవారుజామున వారి ఇంటి వెనక భాగంలో ఉన్న వాటర్ ట్యాంక్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన సమాచారాన్ని తెలుసుకున్న పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పీఎంఈ అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## రైల్వే స్టేషన్లో వ్యక్తి మృతి

*మధిర సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :*



అనారోగ్యంతో బాధపడుతున్న ఓ ప్రయాణీకుడు రైలుదిగి మృతి చెందిన సంఘటన మంగళవారం మధిర రైల్వే స్టేషన్‌లో జరిగింది. రైల్వే జిఆర్పి హెచ్ సి.వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఎన్టీఆర్ జల్లా పెనుగంచిప్రోలు తూర్పు బజారుకి చెందిన కత్తుల శ్రీను (36) అను వ్యక్తి సికింద్రాబాద్ నుండి గుంటూరు వెళ్ళు ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుబండికి వచ్చి మధిర రైల్వే స్టేషన్లో దిగి అనారోగ్య కారణము వల్ల రెండో నెంబర్ ప్లాట్‌ఫార మెట్లపై పడుకొని అలాగే శ్వాస విడిచాడు. కేసుని ఖమ్మం జిఆర్‌పి ఎస్ఐ పి.భాస్కరరావు నమోదు చేయగా మధిర జిఆర్‌పి అవుట్ పోస్ట్ ఇన్‌చార్జ్‌గా తాను దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

*మధిర సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :*

మండలంలో ప్రజాపాలన దినోత్సవం మంగళవారం ప్రభుత్వం , ప్రయివేటు విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపల్ ఛైర్ పర్సన్ మొండితోక లత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తాహశీల్దార్ రాంబాబు, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ డి. మధు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్, తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం వేరువేరుగా పార్టీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ చేశారు. భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అనిల్‌నెహ్రు, తాళ్ళూరి రమేష్, మధిర పట్టణ, రూరల్ ఎస్సైలు ఎన్. సంధ్య, లక్ష్మీభార్గవి పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అప్పారావు, (8వార్డు) వంకాయలపాటి నాగేశ్వరరావు (14వార్డు) సులోచన(16వార్డు) మాధవి (19వార్డు) కట్టాగాంధీ (22వార్డు) మున్సిపల్ కమీషనర్ షఫీ ఉల్లా , మేనేజర్ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

## అత్యున్నత న్యాస్థానాన్ని కూడా బిజెపి కలుషితం చేసింది



*బోనకల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

దేశంలో అత్యున్నత న్యాయస్థానాన్ని కూడా బిజెపి కలుషితం చేస్తూ దేశ ప్రజల నమ్మకాన్ని పోగొడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం అన్నారు. మండల పరిధిలోని రావినూతలలో సిపిఎం గ్రామశాఖల సభలు సీనియర్ నాయకలు గుగులోత్ పంతు అధ్యక్షతన మంగళవారం జరిగాయి. తొలుత సిపిఎం సీనియర్ నాయకులు దొండపాటి వెంకటేశ్వర్లు పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా విక్రం మాట్లాడుతూ గతంలో ఏ ప్రధాని చేయని విధంగా అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి ఇంటికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వినాయకుని పూజ పేరుతో వెళ్లి న్యాయస్థానాలపై ఉన్న గౌరవాన్ని, నమ్మకాన్ని పోగొట్టారని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీనైమన రోజన్నారు. తెలంగాణ సాయుధపోరాట ఘనత కమ్యూనిస్టులదే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. అనంతరం సిపిఎం ఖమ్మం ఒన్‌టౌన్ కార్యదర్శి జబ్బార్ మాట్లాడుతూతెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో సిపిఎం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. బోనకల్ మండలం తెలంగాణ సాయుధ పోరాట యోధుల, అమర వీరుల త్యాగాలతో నిండిపోయిందన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. అనంతరం శాఖా కార్యదర్శులను ఎన్నుకున్నారు. శాఖా కార్యదర్శులుగా మంద వీరభద్రం, రెండో శాఖ కార్యదర్శిగా కొంగర భూసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, నవతెలంగాణ సర్క్యులేషన్ ఇన్‌ఛార్జి ఇరుగు వెంకటేశ్వర్లు, మిషన్ సెక్షన్ ఇన్‌ఛార్జి భూక్యాకృష్ణ, నాయకులు గుగులోత్ నరేష్, మంద వీరభద్రం, కొంగర భూసయ్య, మచ్చ గురవయ్యా, దొండపాటి సత్యనారాయణ, ఎర్రగాని నాగరాజు, గుండు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి



*బోనకల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మండలంలో మంగళవారం విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండలాధ్యక్షులు రావుట్ల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ విశాజ్ఞాచారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. విశ్వకర్మ ఫోటో, జెండాతో విశ్వబ్రాహ్మణ సంఘం ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. రావుట్ల వెంకటాచారి జెండా ఆవిష్కరించారు. పూజా కార్యక్రమంలో వెంకటాచారి దంపతులు పాల్గొన్నారు. మండల పురోహితులు రామకోటాచారి, రాధాకృష్ణమాచారి పూజ నిర్వహించారు అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రావుట్ల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి పంతంగి శ్రీనివాసచారి, మండల గౌరవాధ్యక్షులు సంఘం సీనియర్ సభ్యులు కొండపర్తి వీరభద్రాచారి, చిట్యాల రాజయ్య చారి, మండల సహాయ కార్యదర్శి లక్ష్మి నారాయణ, చిట్టోజు కృష్ణామా చారి, ప్రచార కార్యదర్శి బంగారు అప్పలచారి, కోశాధికారి నంచర్ల బ్రహ్మం, మండల కమిటీ సభ్యులు, మహిళ మండలాధ్యక్ష కార్యదర్శులు, కళ్యాణి, దుర్గ, కోశాధికారి రమాదేవి, నాయకురాళ్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

*బోనకల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

మండలంలో ఘనంగా ప్రజాపాలనా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పున్నం చందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శాస్త్రి, ఎస్ఐ మధుబాబు త్రివర్ణ పతాకం ఎగుర వేశారు. ఈ సందర్భంగా వక్తలు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



*ఎర్రుపాలెం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:*

తెలంగాణ దినోత్సవ వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జమలాపురం కేశవరావు, మాడపాటి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ పతాకావిష్కరించారు. అనంతరం జరిగిన సభలో బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను అవమానపరిచే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం పేరుతో ఉత్సవాలను జరుపుతామని చెప్పడం చరిత్రకు మసీపూడయేనని వివరించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరించడం దారుణమన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కూడా తెలంగాణ ప్రాంత నిజాం నిరంకుశ కబంధహస్తాలలో మగ్గిన నేపథ్యంలో తెలంగాణ విముక్తి కోసం 13నెలలపాటు సాగిన చరిత్రాక పోరాటాన్ని దేశభక్తుల త్యాగాలను ఓటుబ్యాంకు రాజకీయాల కోసం మరుగునపర్చడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నూతక్కి నర్సింహారావు, చావా కిరణ్, చిలువేరు సాంబశి వరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, దేవరకొండ కోటేశ్వరరావు, పాపట్ల రమేష్, పింగలి శ్రీనివాసరావు, పుప్పాల చంద్రమౌళి, గరికపాటి పురు షోత్తం, మిరియాల వెంకటేశ్వరరావు, మల్లెల మోహన్‌రావు, వేల్పుల మోహన్‌రావు, దేవరకొండ ఆజాద్, పుప్పాల బొల్లయ్య, ధనుంజయశర్య, ఈశ్వ రయ్య, కొమ్మినేని కృష్ణారావు, నర్సిరెడ్డి, జ్వాలా సురేష్, సతీష్, జనసేన నాయకులు మిరియాల నాగేశ్వరరావు, హేమ ఏడుకొండలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం



*బోనకల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో హెల్త్‌క్యాంపులు నిర్వహించి అందులో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్లకు హెల్త్ చెకప్ చేసి వారికి వృత్తి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వారికి తగు సూచనలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బోనకల్ ఎస్సీ కాలనీలో హెల్త్ క్యాంపు నిర్వహించి నలుగురు శానిటేషన్ సిబ్బందికి రక్త నమూనాలు సేకరించి ఖమ్మం పంపిచారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఎంపిడిఓ, ఎంపిఓ సిహెచ్‌ఓ శ్రీనివాసరావు, హెచ్‌వి శ్రీలక్ష్మి, బోనకల్ పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, ఎఎన్ఎం సరస్వతి, ఆశాలు పాల్గొన్నారు.

మాట్లాడుతూ భారత దేశంలో హైదరాబాద్ విలీనమైన రోజు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ నళిని, ఆర్ఐ లక్ష్మణ్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన పేరుతో అభయహస్తం గ్యారెంటీల అమలుకు శ్రీకారం







**- ఆరోగ్యశ్రీ సేవలను రూ.10 లక్షలకు పెంచాం**

**- రైతు రుణమాఫీ, గృహజ్యోతి లాంటి పథకాలు అమలు చేస్తున్నాం**

**- ఘనంగా తెలంగాణ ప్రజా పాలన వేడుకలు**

**- పాల్గొన్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:**

ప్రజాపాలన పేరిట అభయహస్తం గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఆరోగ్యశ్రీ సేవలను రూ.10 లక్షలకు పెంచడంతో పాటు రైతు రుణమాఫీ, గృహ జ్యోతి, మహాలక్ష్మీ లాంటి పథకాలు అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రగతి మైదానంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగిస్తూ... సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో కలిసి 76 సంవత్సరాలు పూర్తి చేసుకొని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం కాబట్టి ఈ రోజును జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిందని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దార్శినిక పాలనలో విద్యుత్, నీటిపారుదల, వ్యవసాయ, పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాధి కల్పన, అభివృద్ధి సంక్షేమంతో పాటు ఐటీ నుంచి అగ్రికల్చర్ వరకు అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తూ అనతి కాలంలోనే సంక్షేమ కార్యక్రమాలు అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు హామీలను అమలు చేసి ప్రజల పట్ల తమకు ఉన్న అంకితభావాన్ని చాటుకున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ సేవలను రూ.10 లక్షలకు పెంచడం, రైతు రుణమాఫీ, గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలు అమలు పట్ల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజాపాలన పేరిట అభయహస్తం గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టి అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీ వార్డులకు అధికారులను పంపి గత సంవత్సరం డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించాలన్న లక్ష్యంతో పారదర్శక పాలన అందించడంలో ముందుకు పోతున్నామన్నారు.

**- ప్రజాపాలన కార్యక్రమం...**

ఆరు గ్యారెంటీలను ఈ రాష్ట్రంలో ఉన్న పేదలు, నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని మాట ఇవ్వడం జరిగింది. ఈ ఆరు గ్యారెంటీలను నిక్కచ్చిగా అమలు చేసి తెలంగాణ ప్రజలకు ఒక సంక్షేమ రాజ్యంగా అభివృద్ధి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది. చివరి వరుసలో పేదలకు కూడా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి దరఖాస్తులు స్వీకరించాం. ప్రతీ పథకానికి వేరువేరు దరఖాస్తులు అవసరం లేకుండా ఏ పథకానికి అర్హులైన వారు ఆ పథకానికి దరఖాస్తు చేసుకునే వీలుగా ఒకే దరఖాస్తును అందుబాటులోకి తెచ్చాం. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 1,37,454 దరఖాస్తులు స్వీకరించాం. మహాలక్ష్మీ పథకం ద్వారా తెలంగాణ ఆడబిడ్డలు రాష్ట్రం నలుమూలలకు ఎక్కడైనా అణాపైసా ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడానికి అవకాశం కల్పించాం. జిల్లాలో ఇప్పటి వరకు 1,37,87, 000 మంది మహిళలు ప్రయాణించగా రూ.71,91,52,000 మహిళలకు ఆదా జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ పతకాన్ని కూడా రూ.10 లక్షలకు పెంచడం జరిగింది. జిల్లాలో 57,983 మంది రైతులకు రూ.415 కోట్ల 274 లక్షల 93 వేల 429 రుణమాఫీ చేసి రైతన్నలకు అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించాం. అన్నదాన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు వారిక ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తూ రైతు బీమా అమలు చేసునతన్నామన్నారు. వివిధ కారణాల వల్ల 761 మంది రైతులు మరణించగా, ఇప్పటి వరకు 673 మంది రైతు కుటుంబాల నామినీల బ్యాంకు ఖాతాల్లో రూ.5 లక్షల చొప్పున రూ.33.65 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. గృహజ్యోతి పతకాన్ని అమలు చేస్తూ 200 యూనిట్లు కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతీ ఇంటికి ఉచిత వెలుగులు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం 6 లక్షల 12 వేల 384 మంది ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.30 కోట్ల 33 లక్షల 28 వేలు సబ్సిడీ చెల్లించాం. వరద బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవడం జరిగిందని అన్నారు. అన్ని రకాల నష్టాలను సరిచేసే ప్రక్రియ అమలులో భాగంగా ఆన్‌లైన్ ద్వారా వరద బాధిత కుటుంబానికి రూ.16,500 చెల్లించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి

**- పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:**

స్థానిక రోడ్లు భవనాల శాఖ విశ్రాంతి గృహంలో ఘనంగా భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భగవాన్ విరాట్ విశ్వకర్మ దేవశిల్పి ఆయన అన్ని కళలకు, అన్ని విధాలైన చేతి పనులకు, అన్ని రకాలైన వృత్తులకు ఆద్యబ్రహ్మ అని అన్నారు. ఈయన దేవతలకు కావాల్సిన నగరాలు, ఆయుదాలు తయారు చేసి ఇచ్చారని, అన్ని కుల, చేతి వృత్తిని ప్రోత్సహకరంగా సాగే సూచనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావ్, కొత్వాల శ్రీనివాసరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇందిరా, బీసీ కమ్యూనిటీ సంఘం నాయకులు కాపర్తి వెంకటాచారీ, గోవిందాచారి, వారాది సత్యనారాయణ, పోలోజు సత్యనారాయణ, సిరికొండ స్వరూప, యలగందుల దామాచారి, కీసరి జితేంద్రాచారి, వారాది రామాచారి, సిరికొండ రవికాంత చారి, మారోజు యాదగిరి, రామదుగు వెంకటాచారి, పాడిశెట్టి వెంకటాచారి, సోము కృష్ణమాచారి, చిటికెన మునలయ్య, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**- జాతీయ జెండా ఎగురవేసిన ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:**





ఎంతో మంది త్యాగాలతోనే హైదరాబాద్ నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్ గవర్నమెంట్‌లో విలీనమైందని, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం సిద్ధించిందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న భారతదేశ యూనియన్‌లో విలీనమైన సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యం సాధించడానికి కృషి చేసిన మహనీయుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అదనపు ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్, డీఎస్పీ రెహమాన్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, డీసీఆర్‌బీ సీఐ శ్రీనివాస్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఆర్ఐలు రవి, నరసింహారావు, లాల్‌బాబు, ఎస్సైలు, డీపీవో పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ప్రజాపాలన దినోత్సవం

**- జాతీయ జెండా ఎగురవేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని స్థానిక ఐడీవోసీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీసు బలగాల ప్రత్యేక కవాతును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.

# అంతా మీరే తింటే మరి మాకేది

**ఆ బలమైన వర్గానికి ఇప్పటికే రెండు పదవులు**

**పాత కాంగ్రెస్ కార్యకర్తల అంతరంగం**

**జడ్‌పిటిసికి కూడా తీవ్ర పోటీ**

**అడుగడుగునా అధికార పార్టీలో ఇదే తంతు**

**ఈ తుఫాను ఏతీరాన్ని తాకేనో**



అశ్వారావుపేట-ప్రభాతవార్త

"ఆ బలమైన దమ్మపేట కాంగ్రెస్ వర్గం" వారు మంగళవారం నాడు వార్తలో వ్యక్తం చేసిన ఆవేదన అధికార పార్టీని రకరకాల మలుపులు తిప్పుతున్నది. తామింతదాకా కనీసం ఎంగిలివడలేదని.. పేరుకే సీనియర్లం తప్ప., అసలామాటకొస్తే దమ్మపేట మండలంలో ఇప్పటికే ఆ బలమైన వర్గం రెండు కీలక పదవులు తీసుకున్నదని సీనియర్ నాయకులు కొందరు ప్రభాతవార్త వద్ద వ్యాఖ్యానించారు. ఆయిల్‌ఫెడ్ తో పాటుగా సహకార పరపతి సంఘ అధ్యక్ష పదవిని వారు పొందలేదా అని ప్రశ్నించారు. మాకెవరికీ నామినేటెడ్ పదవుల్లో బోణీ కాలేదని వారంటున్నారు. కాస్త సంయమనం పాటించాలే గానీ ఇలా బయటపడట ం సరికాదని ఓ ప్రముఖుడు అభిప్రాయపడ్డారు. ఇంత పెద్ద వ్యవస్థలో ఆయా సందర్భాల్ని బట్టి ఒకవేళ ఏదేని మాట ఇచ్చినంత మాత్రాన ఆచరణకు వచ్చేసరికి సవాలక్ష ఈక్వేషన్స్ అడ్డుపడే అవకాశాలుంటాయని, ఆశావహులందరికీ దశలవారీగా ఏదో ఓ ప్రయోజనం ఒనగూరుతుందని భావిస్తూ పార్టీ ప్రతిష్ఠను ఇనుమడింపచేయాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని ఆ సీనియర్ అన్నారు. మేమింతదాకా కనీసం ఓముద్ద కూడా తినలేదని, రెండు పదవులు దక్కించుకున్నవారు కూడా ఇలా ఆకలి ఆకలి అనరాదని మరికొందరు కార్యకర్తలు అనడం ఆసక్తికరం. అన్నింటికీ అడ్డుపడకూడదని వారు హితవు పలుకుతున్నారు. ఇదిలా ఉంటే ఇదే దమ్మపేట జడ్‌పిటిసి స్థానానికి కూడా పోటీ చాలా తీవ్రతరంగా ఉండేలా కనిపిస్తున్నది. "ఆబలమైన దమ్మపేట వర్గం " నుంచే ముగ్గురు ప్రముఖులు దీనికోసం పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతుండగా, ఎదుటి గ్రూపునుంచి కూడా ఇదే పరిస్థితి ఉంటుందంటున్నారు. ఈవిషయంలో ఏకాభిప్రాయ సాధన అనేది సాధ్యం కాకపోవచ్చుని, ఎంఎల్ఎ కి ఇది కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతుందంటూ గుసగుసలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో ఎవరికి తక్కువ జరిగినా.. అసమ్మతి సెగలు రగిలి ప్రత్యర్థికి లాభం కలగవచ్చని కూడా అంటున్నారు. ఇదే అదనుగా అప్పుడే బిఆర్ఎస్ ఈ మండలంలో రాజధాని స్థాయిలో పావులు కదుపుతున్నది. కాంగ్రెస్‌లోని లోటుపాట్లను పైస్థాయిలో అధ్యయనం చేసి ఒక నివేదిక తెప్పించుకున్నట్లు సమాచారం. ఓ సీనియర్ రాజకీయవేత్త స్వమండలం కాబట్టి దీనిపై గురి పెట్టి లక్ష్యం సాధించాలనేది వారి వ్యూహంగా కనిపిస్తున్నది. ఇలాంటి పరిస్థితిలో కాంగ్రెస్‌లోని అంతర్గత మనస్పర్ధలు ఇలానే కొనసాగితే ప్రత్యర్ధి లక్ష్యం తేలికైపోవడం ఖాయం.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



## న్యూవిజన్‌లో ప్రజాపాలన దినోత్సవం

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీనమైన సందర్భంగా నిర్వహించుకునే ప్రజాపాలన దినోత్సవాన్ని నగరంలోని న్యూ విజన్ పాఠశాలలో నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎండి.అబాద్ అలీ తెలిపారు. ముందుగా సీనియర్ గణిత ఉపాధ్యాయులు ఎంవి.రమణ జాతీయ పతాకావిష్కరణ గావించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలంగాణ పోరాట చరిత్రను తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూవిజన్ పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్, ప్రిన్సిపాల్ ఎండి.అబాద్ అలీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వరద బాధితులకు గురుఫౌండేషన్ నిత్యవసర సరుకులు పంపిణీ

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:



గురు ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్నేరు ముంపు బాధిత ప్రాంతం మోతీనగర్‌లో వరద బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయం కార్యదర్శి తుంబూరు దయాకర్‌రెడ్డి, గురు ఫౌండేషన్ చైర్మన్ గురుప్రసాద్ చేతుల మీదుగా వరద బాధితులకు నిత్యవసర సరుకులను అందించారు. గురు ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరద బాధితులకు బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు మడిపల్లి బాబు, కిన్నెర వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ జమలయ్య, రిటైర్డ్ ఎమ్మార్వో పి.సాంబశివరావు, ఏసురెడ్డి, గడల వెంకట రామారావు, వెల్లంకి బాబురావు, బొబ్బిళ్లపాటి పుల్లారావు, కొమ్ముప్రసాద్, వి.జగదీష్ కుమార్, పుట్టా శ్రీనివాస్, పందిరి రమేష్, కారు మంచి దయాకర్, రిటైర్డ్ ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు విద్యావసరులు కల్పించడం కరోనా సమయంలో వివిధ మండలాలలో నిత్యవసర సరుకుల పంపిణీ,ఏజెన్సీప్రాంతాల్లో మెడికల్ క్యాంపుల నిర్వహణ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు అవగాహన యాత్రల నిర్వహణ, తదితర స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించామని గురు ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్ తెలిపారు.

## ఆర్ఎంపీ క్లీనిక్ సీజ్

**-పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామానికి చెందిన మోతుకూరి వరప్రద (20) అనే యువతి జ్వరంతో బాద పడుతూ సోమవారం మృతిచెందిన సంఘటన పాఠకులకు తెలిసిందే. దీనిపై స్పందించి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, భద్రాచలం డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.చైతన్య ఆధ్వర్యంలో వృద్ధురాలు వరప్రదకు చికిత్స నిర్వహించిన తూరుబాక గ్రామానికి చెందిన ఆర్ఎంపీ క్లీనిక్ వద్దకు వెళ్ళి పరిశీలించారు. అనంతరం క్లీనిక్‌ను సీజ్ చేశారు. మృతురాలు కుటుంబసభ్యుల వద్దకు వెళ్ళి వరప్రద మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఆసుపత్రిలో చికిత్స పొందిన రికార్డులను పరిశీలించారు. ఆర్ఎంపీ వైద్యులు పరిమితికి మించి వైద్యచికిత్సలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.చైతన్య హెచ్చరించారు. వరప్రద మృతికి గల కారణాల నివేదికను జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు పంపనున్నట్లు నర్సాపురం వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సుభాష్, సిబ్బంది కే.ధర్మారావు, రామకృష్ణ, బాబురావు, నాగమణి పాల్గొన్నారు.



## భద్రాచలంలో ఘనంగా ప్రజాపాలన

భద్రాచలం, సెప్టెంబర్17,ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్, పలు శాఖల కార్యాలయాల్లోని అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రజాపాలన కార్యక్రమ ఉద్దేశ్యాలను తెలియజేశారు. ఎందరో ప్రాణాల ఫలితంగా తెలంగాణ ఏర్పడిందని అన్నారు. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఐటిడిఏ పరిపాలన అధికారిగా సున్నం రాంబాబు

భద్రాచలం, ప్రభాతవార్త :





భద్రాచలం ఐటిడిఏ పరిపాలన అధికారిగా సున్నం రాంబాబు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఉట్నూరు ఐటిడిఏ కార్యాలయంలో పరిపాలనాధికారిగా విధులు నిర్వహిస్తూ ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ ఉత్తర్వులనుసరించి భద్రాచలం ఐటిడిఏ పరిపాలన అధికారిగా విధులలో చేరడం జరిగిందని, ఏవోగా బాధ్యతలు తీసుకునే ముందు ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం బాధ్యతలు తీసుకున్న ఏవోను యూనిట్ అధికారులు సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ .. గతంలో భద్రాచలం ఐటిడిఏలో వివిధ హోదాలలో పనిచేయడం జరిగిందని, అనంతరం ఉట్నూరుకు బదిలీపై వెళ్ళా నా యొక్క బాధ్యతలను సక్రమంగా నిర్వహించానని, కమీషనర్ ఉత్తర్వుల ప్రకారం భద్రాచలం రావడం జరిగిందని, నా విధి నిర్వహణగా గిరిజన సంక్షేమం కోసం శాయశక్తుల కృషి చేస్తానని అందుకు యూనిట్ అధికారులు, సిబ్బంది తనకు సహకరించాలని కోరారు.




# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- మణుగూరు ప్రజాపాలన**

**దినోత్సవంలో ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :*

ప్రజాసంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాచరికపాలన నుంచి తెలంగాణ సమాజం ప్రజాపాలన దశకు పరివర్తన చెందిన రోజు అని, సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజును పురస్కరించుకొని



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రప్రభుత్వం ఎన్నోరకాల ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తుందన్నారు. ప్రజాశ్రేయస్సే కాంగ్రెస్‌ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఆయన తొలుత తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, సామా శ్రీనివాసరెడ్డి, కూచిపూడి బాబు, రహీంపాష, సాంబశివరావు, మానస, ఆదిలక్ష్మి, వరలక్ష్మి, అబ్దుల్లా, పాతూరి వెంకన్న, బాబ్‌జానీ, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల పోరాటంతోనే నిజాం పాలన నుంచి విముక్తి

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :*



కమ్యూనిస్టుల పోరాటఫలితమే నిజాం పాలన నుంచి ప్రజలకు విముక్తి లభించిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో సమితిసింగారం గ్రామం నందు రజబ్‌అలీ స్థూపం వద్ద నిర్వహించిన తెలంగాణ సాయుధపోరాట వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఎందరో కమ్యూనిస్టుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ సంస్థానాకి విముక్తి కలిగిందని అన్నారు. ఆ నాయకుల స్ఫూర్తితో యువత ముందుకు నడవాలన్నారు. ఈ పోరాటస్ఫూర్తి ఆనాటి ప్రభుత్వం స్పందించి సెప్టెంబర్ 17న తెలంగాణ విముక్తిగావించిందని, నాటి నుంచి నేటి వరకు సుదీర్ఘపోరాట చరిత్రను తెలంగాణ సాయుధపోరాట వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్నామని, ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత సీపీఐ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మికుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, యడారి రమేష్, సాంబయ్య, కామిశెట్టి రామారావు, సమ్మక్క, నిర్మల, సీతారాములు, రమేష్, రాజబాబు, శివయ్య, వీరయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ప్రసాదు, ప్రమీల, సతీష్, సురేందర్, సంపత్, వీరమల్లు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :*



మణుగూరు స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కాంతాచారి, దీపక్, లంకా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :*



మణుగూరు మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సతీష్‌కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఫారెస్ట్ డివిజన్ కార్యాలయంలో ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మోయినుద్దీన్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఉమామహేశ్వరరావు జాతీయజెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసంచేస్తున్న ప్రభుత్వం

**- పినపాక మాజీఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ**

**జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తుందని పినపాక మాజీఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం పట్టణంలోని తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర సచివాలయంలో కాంగ్రెస్‌ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుచేయడం పట్ల, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఖరికి నిరసనగా తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసినట్లు తెలిపారు. అనేక పథకాలపేరుతో రాష్ట్రప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తుందన్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, కుర్రి నాగేశ్వరరావు, రమణ, కృష్ణ, రమాదేవి, సురేష్, రవి, అక్కి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో మంగళవారం స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్రప్రభుత్వం, కోల్‌మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నుంచి 31వరకు సింగరేణి వ్యాప్తంగా స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించబడుతుందని ఇందులో భాగంగా మణుగూరు జీఎం కార్యాలయం ప్రాంగణంలో ప్రిపరేషన్ దశ ప్రారంభించినట్లు పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు తెలిపారు. తొలుత అన్నిగనులు, డిపార్టుమెంట్ల నందు స్వచ్ఛతా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు శ్రీనివాస్, ఏఎస్‌వో వెంకటరామారావు, డీజీఎం(పర్సనల్) రమేష్, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(క్వాలిటీ) వెంగలరావు, సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్, సర్వే అధికారి శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కంపెనీక్వార్టర్లను పరిశీలించిన హౌస్ అలాట్‌మెంట్ కమిటీ బృందం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 17 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో సింగరేణి కాలరీస్ కంపెనీ క్వార్టర్లను హౌస్ అలాట్‌మెంట్ కమిటీ సభ్యులు మంగళవారం పరిశీలించారు. గత రెండు రోజులుగా కమిటీసభ్యులు కాలనీలో పర్యటిస్తూ క్వార్టర్ల స్థితిగతులను పరిశీలించి అక్కడ నివశిస్తున్న వారి నుంచి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్, ఎస్ఈ మధుసూదన్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, ఈఈ ప్రవీణ్ పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

*పినపాక, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల వ్యాప్తంగా జరిగే క్రీడా పోటీల ప్రారంభంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనకు విద్యార్థులు సంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే క్రీడా పోటీలు ప్రారంభించి విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులతో వాలీబాల్ ఆడి క్రీడలు ప్రారంభించారు. వ్యక్తిత్వ వికాసానికి విద్యార్థి దశ నుంచే క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. క్రీడాస్ఫూర్తితో విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలన్నారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మండల విద్యాశాఖాధికారి వీరస్వామిని సన్మానించారు. పాఠశాల ఆవరణలో అమ్మపేరుతో మొక్క నాటుదాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించి తన తల్లి రాములమ్మ పేరుతో మొక్కను నాటారు. ప్రతి ఒక్కరు నాటిన మొక్కను బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. జానంపేట ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి ఆయన రోగులను పరామర్శించారు. ఆస్పత్రిలో వసతులు, ఆరోగ్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యురాలు శృతితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. 20 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. పాండురంగాపురంలో అనారోగ్యంతో బాధ పడుతున్న కొర్సా నరేష్‌ను కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మాజీ వైఎస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, మాజీ ఎంపిటిసి పోలిశెట్టి హరీష్, నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, ఉడుముల శ్రీనివాస రెడ్డి, రాములు, మధు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వరరావు, స్థానిక అధికారులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం..



ఇల్లెందు, సెప్టెంబర్ 17,(ప్రభాతవార్త):

నవరాత్రులు పూజలు చేసిన అనంతరం మంగళవారం గణనాథుడు గంగమ్మ ఒడిలో ప్రశాంతంగా చేరాడు. ఇల్లెందు పురపాలక




వర్గం ఆధ్వర్యంలో పాతబస్టాండ్ వద్ద విగ్రహాలకు పూలతో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు ఘన స్వాగతం పలికారు. ఉత్సవ కమిటీలు భారీ డప్పులతో, నృత్యాలు చేస్తూ గణేష్ విగ్రహాలను పట్టణంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. పట్టణంలోని 1వ, వార్డు సత్యనారాయణపురంలోని దర్గాకు వెళ్లె దారిలో ఉన్న చెరువులో పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన గణనాథులను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ బత్తుల సత్యనారాయణ ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ యాదగిరి, కౌన్సిలర్లు, నాయకులు దొడ్డ డానియేలు, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, మండల రాము, చిట్టిబాబు, ధనుంజయ్ తదితరులున్నారు.

## మెడికల్ కౌన్సిల్ చేస్తున్న దాడులు ఆపాలి..

గుండాల, సెప్టెంబర్ 17,(ప్రభాతవార్త):



ఏజెన్సీ ప్రాంతంలో పేదలకు ప్రాథమిక వైద్యం చేస్తున్న ఆర్ఎంపిలపై మెడికల్ కౌన్సిల్, ఐఎంఎ చేస్తున్న దాడులను ఆపాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆర్ఎంపిలకు శిక్షణ ఇచ్చి సంక్షేమ చట్టం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చారీ, ఎన్డీ పార్టీ, మాస్ లైన్, కాంగ్రెస్, టిడిపి, సిపిఐ, టిఆర్ఎస్ నాయకులు ముక్తి సత్యం, అజయ్, పాపారావు, అప్పారావు, రమేష్, వీరన్న, పలువురు ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం..

గుండాల, సెప్టెంబర్ 17,(ప్రభాతవార్త):

గుండాల టౌన్ 11కెవి ఫీడర్ లైన్ల మరమ్మతుల పనులు నిర్వహించవలసి ఉన్న కారణంగా నేడు గుండాల గ్రామంలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఘనంగా ప్రజాపాలనా దినోత్సవ వేడుకలు

తల్లాడ, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త)

తల్లాడలో మంగళవారం ఘనంగా ప్రజాపాలనా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో



ఎం. చంద్రమౌళి, తహశీల్దార్ కార్యాలయంలో వి. రవికుమార్, పంచాయితీ కార్యాలయం వద్ద కృష్ణారావు, ఏఓ కార్యాలయం వద్ద ఎండీ. తాజుద్దీన్, పోలీస్‌స్టేషన్ వద్ద బి. కొండలరావు, ఆసుపత్రి వద్ద డాక్టర్ రత్నమనోహర్, ఎన్ఎస్పి కార్యాలయం వద్ద డిఇ శ్రీనివాసరావు, సొసైటి



వద్ద చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మల్లారం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, జిల్లా పరిషత్ పాఠశాల వద్ద హెచ్ఎం పారుపల్లి ప్రసూన, అటవీశాఖ రేంజర్ కార్యాలయం వద్ద ఉమ, రింగ్ రోడ్డు సెంటర్లో కాపా సుధాకర్‌లు జెండాలను ఆవిష్కరించారు.

## రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతున్నది.. కోరం




ఇల్లెందు, సెప్టెంబర్ 17,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వానా సంక్షేమ పాలన కొనసాగుతున్నదని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలన్ని కూడా ప్రజా పాలనలో అభివృద్ధి దిశగా ముందుకు పోతున్నాయన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా పేదలను మోసం చేయకుండా వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రానున్న కొద్ది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లతోపాటు కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం ఇవ్వనున్నదన్నారు. గత ప్రభుత్వం ఓట్ల కోసం వాడుకొని అన్యాయం చేయదని, ప్రజలు అధైర్య పడొద్దని సూచించారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి లబ్ది చేకూరేలా నాయకులు, కార్యకర్తలు చొరవతీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీపాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియేల్, జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, కమల్‌కోరి, మున్సిపల్ మాజీ చైర్మన్ అనసూయ, మాజీ సర్పంచ్‌లు పద్మ, స్వాతి, నాయకురాలు సరస్వతి తదితరులున్నారు.

## తెలంగాణ తల్లిని అవమానించిన సిఎం: హరిప్రియ

ఇల్లెందు టౌన్, సెప్టెంబర్ 17,(ప్రభాతవార్త):



తెలంగాణ సచివాలయం ముందు ఏర్పాటు చేయాల్సిన తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ తల్లిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవమానించారని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, బిఆర్ఎస్ నేత దిండిగాల రాజేందర్‌లు విమర్శించారు. మంగళవారం స్థానిక జగదాంబసెంటర్‌లోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటును నిరసిస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. గతంలో సోనియాగాంధీ, రాహూల్‌గాంధీలను తిట్టిన సిఎం ఇప్పుడు వాళ్లే దేవతలంటూ రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం ఢిల్లీ పెద్దల మెప్పు కోసం సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ ఆత్మగౌరవంతో చెలగాటమాడాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, శీలం రమేష్, జెకె శ్రీను, దేవిలాల్, కమ్ముంపాటి రేణుక, బాన్‌సింగ్, వీణ, లలిత శారద, కడకంచి పద్మ, గిన్నారపు రాజేష్, హరికృష్ణ, ఆదూరి రవి, సన రాజేష్, పాలడగు రాజశేఖర్ తదితరులున్నారు.

## ఆసుపత్రి కార్మికుల ధర్నా

కల్లూరు, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త)




కల్లూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు విధులు నిర్వహిస్తున్న ఆసుపత్రి స్వీపర్లు, పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డులు మంగళవారం ఏఐటియూసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, పనిభారం నుండి విముక్తి కల్పించాలని తెలిపారు. 18వ తేదీన ఆర్డిఓ కార్యాలయం వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన ఆందోళన కార్యక్రమం, 19వ తేదీ హైదరాబాద్ కమీషనర్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, నాగమణి, సరోజిని, ప్రమోద్,కృష్ణ, రమాదేవి, మేరి తదితరులు పాల్గొన్నారు.




# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## 30న ఛలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి



టేకులపల్లి,(ప్రభాతవార్త సెప్టెంబర్ 17:

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.మంగళవారం మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే పర్మినెంట్ చేసి వేతనాలను పెంచాలన్నారు.కార్మిక సమస్యలపై సెప్టెంబర్ 19న ఖమ్మంలో రెండు ఐఎఫ్టియూ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రాంతీయ సదస్సును కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సరికొండ నాగేశ్వరరావు,ఐఎఫ్టియూ స్టేట్ నాయకులు డీ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి , జిల్లా నాయకులు తొగర సామెల్,అన్నాజీ,ఎర్రయ్య,మహేష్ ప్రసాద్,లింగా తార్య, నాను,చారి పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి పండుగ వేడుకలు

టేకులపల్లి,(ప్రభాతవార్త సెప్టెంబర్ 17:

టేకులపల్లిలోని శ్రీ మద్విరాట్ పోతూలూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మంగళవారం



విశ్వకర్మ జయంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్ర పటానికి పూజలు చేశారు.ఈ మేరకు విశ్వకర్మలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని టేకులపల్లి విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు తొడోజు బిక్షమయ్య కోరారు. ఈ కార్యక్రమంలో పర్వతపు ఉపేంద్రచారి, ఉరిమెళ్ళ యాదచారి, చిలకమర్రి హయగ్రీవచారి, ఆలయ పూజారి మంతోజు పవన్‌కుమారచార్యులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓసీలో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహణ

టేకులపల్లి, (ప్రభాతవార్త సెప్టెంబర్ 17:

కేంద్ర ప్రభుత్వం ,కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో ఆక్టోబర్ 2 నుంచి 31 ఆక్టోబర్ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని సింగరేణి వ్యాప్తం గా నిర్వహించాలని యాజమాన్యం




తెలినట్లు మేనేజరన సౌరబ్ సుమన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ.. స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే కార్యాలయ ఆవరణలో స్పెస్ మేనేజ్‌మెంట్ ఉన్న ఫైల్లు స్క్రాప్ అర్జీ స్పేస్‌లు పెండింగ్‌ను క్లియర్ చేయాలని,పరిసరాలు, పర్యావరణం చూట్టూ స్వచ్ఛతపై దృష్టి పెట్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెప్టెంబర్ 17 నుంచి 27 వరకు నిర్వహించే సన్నాహక దశలో అవసరమైన క్లీనింగ్ చేసి భద్రపర్చలని, పని స్థలాలను ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం జరుగుతుందన్నారు. 02 ఆక్టోబర్ నుంచి 31 ఆక్టోబర్ వరకు గుర్తించబడిన పని ప్రదేశాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేనేజర్ శ్రీకాంత్, విశ్వనాథ్‌రెడ్డి, యస్ ఈ మైనింగ్ సినియర్ పర్సనల్ అధికారి అజయ్, యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, ఆశోక్ పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*



రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ తల్లిని అవమానించేలా నిర్ణయాలు తీసుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆరోపించారు. సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని నిరశిస్తూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మెచ్చా కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పిచ్చోడి చేతిలో రాయలా రేవంత్ రెడ్డి చేతిలో తెలంగాణ ఉందని అన్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకి ఎమిటి సంబంధమని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు పక్కన పెట్టి డైవర్షన్ చేయడానికే ఈ డ్రామాలు అని అన్నారు. ప్రజలు వీటిని గమనిస్తున్నారని బుద్ధిచెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నందిపాడులో సాయుధ పోరాట వారోత్సవాలు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*




మండలంలోని నందిపాడు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను మంగళవారం చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పుల్లయ్య మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం పీడిత ప్రజల విముక్తి కోసం నాడు కమ్యునిష్టుల నేతృత్వంలో నాటి రజాకర్‌లపై సాయుధ పోరాటం జరిగితే నేటి పాలకులు పార్టీకో నినాదంతో జరపడం విచారించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమలో కారం జోగారావు, వీరభద్రం, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

*కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 74వ, జన్మదినం సందర్భంగా కామేపల్లిలో బిజెపి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. స్వచ్ఛందంగా కార్యకర్తలు, అభిమానులు 20 మంది యువకులు రక్తదానం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు జె.రామారావు, ప్రధాన కార్యదర్శి ఆర్.రమణయ్య, భాస్కర్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య శ్రీను నాయక్, భాగం రంగారావు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్ నారాయణ, సీనియర్ నాయకులు పి.రామచంద్రయ్య, రాజేష్, వీరన్న, కృష్ణ, నరేష్, వేణు, రవీందర్, శ్రీనివాస్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీను వైద్య సిబ్బంది పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో రక్తదానం సామాజిక అవసరమని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుజాలే శ్రీనుయాదవ్ అన్నారు. ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానానికి మించిన గొప్పదానం మరొకటి లేదని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయటం వల్ల గుండెపోటు క్యాన్సర్ కొలస్ట్రాలు రక్తపోటు బారిన పడకుండా ఉండవచ్చున్నారు.

## పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురికి జైలు శిక్ష

*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త:*

పోలీసు అధికారి విధులకు ఆటంకం కలిగించినందుకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి భానుమతి మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి.. 2021 ఫిబ్రవరి 14వ తేదీన అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ మధుప్రసాద్ తన సిబ్బందితో అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామ సెంటర్‌లో నల్లపాడు గ్రామం వైపు వెళ్లే టీ జంక్షన్ వద్ద వహన తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు పోలీసులకు ఆటంకం కలిగించారు. వీరిని బండితో ఢీ కొట్టి కాళ్లు, చేతులు విరగ్గొడితే ఇంకోసారి తనిఖీ చేయరంటూ అతివేగంతో ఎస్సై మధుప్రసాద్‌ను ఢ్యాష్ ఇవ్వగా ఎస్సై కిందపడ్డారు. ఈ ఘటనపై ఎస్సై కేసు నమోదు చేయగా కోర్టులో ముగ్గురిపై నేరం రజువు కాగా ఒక్కొక్కరికి ఏడాది చొప్పున జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ



*దమ్మపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*

దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1991-92 విద్యా సంవత్సరపు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణగా అందజేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు జరుగుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఈ క్రీడా దుస్తులను తహశీల్దార్ చందా నరేష్, ఎంపిడిఓ రవీందర్‌రెడ్డి, హెచ్ఎం చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటి చైర్మన్ పాకనాటి శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు దాసరోజు రామారావు, జివిఎన్ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ముష్టిబండలో తెలంగాణ తల్లివిగ్రహానికి పాలాభిషేకం

*దమ్మపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని తెలంగాణ తల్లివిగ్రహానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. తెలంగాణ సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన ప్రదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల నిరసనగా రాష్ట్ర నాయకులు కెటిఆర్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు మెచ్చా తెలిపారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మరుక్షణం అక్కడ విగ్రహాన్ని తొలగించే బాధ్యత మేము తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తూత నాగమణి, దారా యుగంధర్, అంకత ఉమామహేశ్వరావు, కృష్ణయ , కిషోర్, వెంపటి భరత్, ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, దొడ్డ నాగేశ్వరావు, పాకనాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు సిపిఐ వినతి

*దమ్మపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*




మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ క్రమంలో మండల సహాయ కార్యదర్శి యార్లగడ్డ మణికంఠ మాట్లాడుతూ మండలంలోని ముష్టిబండలో గత నాలుగు సంవత్సరాలుగా పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని అక్కడ నీళ్ళు, విద్యుత్ లేక ఇబ్బందులు పడుతున్నారని కావున ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి తక్షణం అక్కడ సౌకర్యాలు కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెజవాడు రాము, జాన్‌బీ, గాజుబోయిన కృష్ణవేణి, నక్క నాగమణి, నాగార్జున, శ్రీను, సుజాత, బుల్లెమ్మ, మస్తాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అంకంపాలెం గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలను, దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం సందర్శించారు. అంకంపాలెంలో పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి మద్యాహ్నభోజనం చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి మొబైల్ వాడకం వలన విద్యార్థులపై ప్రభావం పుడుతందని కావున విధి నిర్వహణలో మొబైల్ వాడవద్దని అన్నారు. విద్యార్థులకు క్రీడాట్రాక్ దుస్తులను అందజేశారు. భోజనం నాణ్యమైన మెనూ ప్రకారం అందించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## సాకారం కాని.. ఏళ్ళ కల

*దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,17,ప్రభాతవార్త ;*

మండల కేంద్రంలో ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న జూనియర్ కళాశాల మండల ప్రజలకు సాకారం కాని కలలానే మిగిలింది. మండల కేంద్రంలోని పదో తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులకు జూనియర్ కళాశాలకు వెళ్ళి చదవలంటే సుదుర ప్రాంతలైన అశ్వారావుపేట, సత్తుపల్లి, కొత్తగూడెం వంటి ప్రాంతాలకు వెళ్ళి చదవాల్సిన పరిస్థితి ఉంది. కొంత మంది తమ పిల్లలను బయటకు పంపలేక ప్రైవేటు కాలేజిల్లో ఫీజులు కట్టి చదివించ లేక కింది, మధ్య తరగతి కుటుంభాలు నలిగి పోతున్నాయి. దీనిని దృష్ఠిలో ఉంచుకుని ఇక్కడి పిల్లల తల్లి దండ్రులు దమ్మపేట మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయ్యలని స్థానిక ఎమ్మెల్యేలకు, మంత్రులకు విన్నవించుకుంటున్నారు. జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పి ఎన్నికలలో హమిలిచ్చి పబ్బంగడుపుతున్నరే తప్ప జూనియర్ కళాశాల ఏర్పాటు చేయటు కొరకు కృషి చేయటం లేదని కొన్ని రాజకీయ పక్షాలతో పాటు మండల ప్రజలు మండిపడుతున్నారు. గత ప్రభుత్వంలో జూనియర్ కళాశాల గత సంవత్సరం జూన్ నెలలో ఏర్పాటు చేస్తామని హడవుడి చేసిన కార్యరూపం దాల్చలేదు. కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం స్థానిక ప్రస్తుత ఎమ్మెల్యే ప్రజలకు ఇచ్చిన హమీ మేరకు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయటం తథ్యం అనుకున్న ప్రజలకు మరోసారి నిరాశ తప్పలేదు. ప్రస్తుత విద్యా కాల సమయం మించి పోవటంతో ఇక ఇప్పట్లో జూనియర్ కాలేజి ఏర్పాటు జరగదని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల కేద్రంలో పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థుల ఇబ్బందులను దృష్ఠలో ఉంచుకుని వచ్చే విద్యా సంవత్సరానికి జూనియర్ కళాశాల అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్ధుల తల్లి, దండ్రులు కొరుతున్నారు.

## బిజెపి నేతృత్వంలో విమోచనా దనం

*అశ్వారావుపేట రూరల్:ప్రభాతవార్త*



తెలంగాణా విమోచనా దినాన్ని భారతీయ జనతాపార్టీ అశ్వారావుపేట శాఖ ఘనంగా నిర్వహించింది. భద్రాచలం రోడ్‌లో అధ్యక్షులు బండారు చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నిజాం నిరంకుశ పాలనలో చెలరేగిపోయిన రజాకార్‌ల ఆటకట్టించేందుకు సర్దార్‌వల్లభ్‌భాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలో చారిత్రాత్మకమైనదని వేఖర్ గుర్తుచేశారు. అనంతరం అమ్మసేవాసదన్ లో దేశ ప్రధాని నరేంద్రమోడి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అన్నసంతర్పణతో పాటుగా వృధ్ధులకు పండ్లు పంపిణీ చేశారు. భారత జాతి ఘనతని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత ప్రధానిదేనని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జల్లిపల్లి అరవింద్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ మణికంఠ, చిట్టి శ్రణ్‌కుమార్, సీమకుర్తి సుబ్బారావు, దూబగుంట్ల నరేష్, బుడిపుటి శ్రీను, అక్షయ్, ఖాదర్‌బాబా, ఇతర కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## నూతన కార్యాలయంలో మోడీ జన్మదిన వేడుక

*దమ్మపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*



మండల కేంద్రం దమ్మపేటలో బిజెపి నాయకులు దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్మించిన నూతన పార్టీ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో దారా నాగేశ్వరావు, పల్లపు వెంకటేశ్వరావు, ఉడతనేని విశ్వేశ్వరావు, శ్రీన, ముత్యాలరావు, ప్రసాద్, నాగరాజు, రత్నకుమారి, రాజేశ్వరి, పోలయ్య, చందు, గుప్త, ఫణీంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



వైరా, సెప్టెంబర్17,ప్రభాతవార్త: వైరా నియోజకవర్గ కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జాతీయజెండాను ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఎగరవేశారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య అతిధిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం ప్రజలు సుభిక్షంగా ఉంటారని, నీళ్ళు నిధులు నియామకాలు పరిపుష్టుగా అందుతాయని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియాగాంధికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఏ ఆకాంక్షతోనైతే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందో దానికి విరుద్ధంగా ఈ పది సంవత్సరాలు కెసిఆర్ కుటుంబం ఈ రాష్ట్రాన్ని నిలువ దోపిడి చేసి నిరంకుశ పాలనకు తెరలేపారు. ఈరోజు ఆ నిరంకుశ పాలనకు ఉద్వాసనం పలికి ప్రజా పాలనను ప్రజలకు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సందర్భంగా సెప్టెంబర్17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ఏర్పాటుచేసే తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడినడ, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, బొర్రా రాజశేఖర్, రాంపూడి రోశయ్య, కట్ల రంగారావు, పొదిల హరినాథ్, పాలేటి నర్సింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, ఫనితి శ్రీను, పల్లపు కొండలు, కొప్పురావూరి శబరినాథ్, డాక్టర్ దారెల్లి కోటయ్య, బిడికె.రత్నం, చప్పిడి వెంకటేశ్వరరావు, దార్న రాజశేఖర్, ఫణితి సైదులు, షేక్ సైదా, జవ్వాజి నగరాజు, శీలం చంద్రశేఖర్‌రెడినడ, మాధవరావు, కట్ల సంతోష్, సూర్యదేవర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటస్ఫూర్తే భావి తరాలకు దిక్సూచి



కొణిజర్ల, సెప్టెంబర్ 17,, ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ పోరాటాల స్ఫూర్తితోనే భావితరాల ప్రజా సమస్యల పరిష్కారానికి దిక్సూయిగావించిందని సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పలువురు నాయకులు కొనియాడారు. మంగళావరం కొణిజర్ల మండల కేంద్రంలో సిపిఎం ఆఫీస్ లో పార్టీ మండల ప్లీనం పార్టీ సీనియర్ నాయకులు మోత్కురి వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి మందుగా వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా తెలంగాణ పోరాట వారోత్సవాల సందర్భంగా తెలంగాణ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటాలకు మండల సీనియర్ నాయకులు కొప్పులకృష్ణయ్య, దారగాని రాములు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు భ్యా వీరభద్రం హాజరై మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి వ్యక్తి కోసం ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిజం సైన్యాన్ని ఎదిరించి దొరల చేతులలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత మన కమ్యూనిస్టు నాయకులది ఈ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణాలు కోల్పోయారు వారి ప్రాణ త్యాగమే ని భూములు పెంపకం అమరుల పోరాట పటిమ ను స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలి అన్నారు. త్వరలో పార్టీ జాతీయ మహాసభలు రాష్ట్ర మహాసభలు జిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంలో మండలంలో అన్ని గ్రామ శాఖ మహాసభలో జరపాలని ఆ మహాసభలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పనిచేయాలన్నారు దేశంలో రాష్ట్రంలో కమ్యూనిస్టులు అవసరం ఎంతైనా ఉందన్నారు పేద ప్రజలకు సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టులు పోరాటాలే కీలకమన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయాలన్నారు మన రాష్ట్రంలో రైతులందరికీ రుణమాఫీ పూర్తిగా చేయాలన్నారు వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు 10 లక్షలు ఆర్థిక సహాయం చేయమన్నారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ ఐద్వా జిల్లా నాయకులు మెరుగు రమణ పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్ల కుటుంబరావు పార్టీ మండల కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాసరావు దొడ్డపనేని కృష్ణార్జున రావు చింతపల్లి ప్రసాదు చింతపల్లి ప్రసాదు అన్నారపు వెంకటేశ్వర్లు పుల్లూరు వెంకటేశ్వర్లు బుర్రి గోపయయ్య బోడ్డుపల్లి వీరభద్రం తాతాపద్మ తాళ్లపల్లి విజయ కుర్రేలీ సరోజిని జోనబోయిన అంజయ్య మాధవరెడ్డి వడ్డేఅజయ్ కుమార్ గండమాల సుధాకర్ తాతా వెంకయ్య హరి చందుతదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి భారీ బందోబస్తు



కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త: వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో జరిగిన శోభాయాత్రకు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. జిల్లా





ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ రెహమాన్ సూచనలతో ట్రాఫిక్ ఎస్సై నరేష్ తన సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తున్నారు. శోభాయాత్రగా తరలి వచ్చే విగ్రహాలను ఒకవైపు నుంచి భద్రాచలం తరలించారు. ఇతర వాహనాలు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారు.



## ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎడవల్లి



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త: రాచరిక పాలన దొరల దాష్టీకం అంతమైన సందర్భంగా భారతావనిలో విలీనంతో మొదలైన ప్రజాస్వామిక ప్రస్థానం ప్రజాపాలనలో జయజయహే తెలంగాణ జననీ జయకేతనం... రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ తెలిపారు. పాల్వంచ పార్టీ ఆఫీసులో టౌన్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వీరయ్య చౌదరి, కట్టా సోమయ్య, పెంకి శ్రీను, బద్ది కిషోర్, చింతా నాగరాజు, షేక్ షఫీ, చిన్నంశెట్టి రంగారావు, దస్తగిరి, బత్తుల వెంకటేశ్వర్లు, ఆరుద్ర సత్యనారాయణ, రాములు నాయక్, బోషెట్టి సాంబయ్య పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఎంపీడీవో జి.రవీందర్, ఎంపిఓ పి.ప్రభాకర్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో ఏ.శ్రీరాణి, కళాశాల ప్రిన్సిపాల్ బి.విద్యాసాగర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వినోద్, పంచాయతీ కార్యదర్శి ఆర్.నరసింహ, ప్రముఖ సామాజిక వేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్ మంగళవారం మొక్కలు నాటారు.





## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



వైరా, సెప్టెంబర్17,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించుకుంటున్న సందర్భంగా వైరా మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపాల్ చైర్మన్‌సూతకాని జైపాల్ జాతీయ పతాకానినన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన మీద ఎందరో పోరాటం చేయడం వలన ఈ రోజు వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ సిహెచ్.వేణు, నాయకులు మున్సిపాల్ సిబ్బంది,మెప్మా సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం





కల్లూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామపంచాయితీ, పాఠశాల నందు మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ బానిస సంకెళ్ళు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైందని, తెలంగాణ అంటేనే త్యాగం అని, దొడ్డి కొమరయ్య లాంటి ఎంతో మంది వీరులు ప్రాణత్యాగం చేశారని, సెప్టెంబర్ 17 పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన చేయాలని నిర్ణయించడం మంచి ఆలోచన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టంశెట్టి ఏడుకొండలు, పెద్దబాల నరసింహారావు, మాడిశెట్టి శ్రీనివాసరావు, బంజల రాధాకృష్ణ, తండు రాములు, పెద్దపులి వెంకటేశ్వరరావు, అబ్బూరి శ్రీధర్‌రావు, రంగు లక్ష్మణరావు, పెద్దబోయిన విజయ్, గ్రామ సెక్రటరీ, ఉపాధ్యాయులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు. కల్లూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్‌డిఓ. ఎల్. రాజేంద్రగౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శోభాయాత్రలో పాల్గొన్న కోనేరు చిన్ని, రంగాకిరణ్



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 17 - ప్రభాతవార్త: గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా కొత్తగూడెంలో జరిగిన శోభాయాత్రలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోనేరు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రంగాకిరణ్‌లు పాల్గొన్నారు. త్రీటౌన్‌సెంటర్‌లోని ప్రత్యేక వేదిక పై నుంచి భద్రాచలం తరలి వెళ్తున్న విగ్రహాలకు పూలమలలు వేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

# గంగారం గణేష్ లడ్డూని దక్కించుకున్న "మధుబాబు"

## వేలంలో 1 లక్షా 11 వేల 116 పలికిన లడ్డూ ధర



**సత్తుపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపంలో గణనాధుని వద్ద తొమ్మిదిరోజుల పాటు పూజలు అందుకున్న లడ్డూను సోమవారం ఉత్సక కమిటీ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. సత్తుపల్లి మండలం, గంగారం వీరాంజనేయ స్వామివారి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల వేడుకల్లో



భాగంగా సోమవారం రాత్రి రండుత్సక కమిటీల ఆధ్వర్యంలో లడ్డూకు వేలం పాటు నిర్వహించారు. ఈ వేలంలో గ్రామానికి చెందిన మాజి వైస్ ఎంపిపి దాసరి వెంకటి రామిరెడ్డి (చిట్టినాయన ) కుమారుడు , కాంగ్రెస్ మండల యువ నాయకుడు, ప్రముఖ వ్యాపార వేత్త దాసరి మధుమోహన్‌రెడ్డి (మధుబాబు), 1 లక్షా 11 వేల 116 లకు వేలం పాటలో లడ్డూని పాట పాడి దక్కించుకున్నారు. అత్యధికంగా లడ్డూని వేలంపాట పాడిన దాసరి మధుబాబుకి ఆలయ కమిటీ నిర్వాహకులు లడ్డూను ఆయనకు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ వైస్ ఎంపిపి దాసరి వెంకట రామిరెడ్డి, కోలగట్ల చె న్నారావు, కావేటి అప్పారావు, రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**నిమజ్జనానికి తరలి వెళ్లిన గణనాధులు :**

గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని పలు వీధుల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలు మరియు మండలాల్లో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను తొమ్మిది రోజుల పాటు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణనాధులకు పూజలు నిర్వహించి సోమవారం గణనాధులను అంగరంగ వైభవంగా ఊరేగిస్తూ నిమజ్జనానికి పట్టణంలోని తామర చెరువు, మండలపరిధిలోని బేతుపల్లి చెరువుకు ప్రత్యేక వాహనాల ద్వారా గణనాధులను ఊరేగింపుగా తీసుకెళ్లి పెద్ద పెద్ద క్రైన్ల సహాయంతో సోమవారం నిమజ్జనం చేయడం జరిగింది. పట్టనంలో కోదండరామయ్య ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధులను చివరి రోజున రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు ఆయనకు ఆర్యవైశ్య సంఘం మండల మరియు పట్టణ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, వాసవిక్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు పసుమర్తి గోపాలరావులు సాధరంగా ఆహ్వానించి ఆయు స్వాగతం పలికారు. గణేష్ మండపంలో నవరాత్రులు గణేష్‌ని పూజల అనంతరం హుండీలో భక్తులు వేసిన కానుకలను మున్సిపల్ అధికారుల సమక్షంలో లెక్కించగా రూ.3500 రాగా, వాటిని కలెక్టర్ ఆదేశాల మేరకు ఖమ్మంలో మున్నేరు వరద బాధితుల సహాయార్ధం మున్సిపల్ అధికారులకు ఆర్యవైశ్య సంఘం మండల మరియు పట్టణ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, వాసవిక్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు పసుమర్తి గోపాలరావులు అం దజేయడం జరిగింది.



అనంతరం గణేష్ ఊరేగింపులో డా. మట్టా దయానంద్, ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని పట్టణంలోని ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణనాధుల శోభాయాత్రలో వివిధ రకాల వేష ధారణతో కొలాటాలు, నృత్య ప్రదర్శలను, మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేయడం జరిగింది. పై రెండు చెరువుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘనలు జరగకుండా కల్లూరు ఏసిసి అనిశెట్టి రఘు, సిఐ టి. కిరణ్‌లు పోలీస్ బంధో బస్తు ఏర్పాటు చేయడంతో పాటు గజీతగాళ్లు మరియు విద్యుత్ లైట్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిరంది. దాదాపు 45 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను పై తామర చెరువు, బేతుపల్లి చెరువుల్లో పెద్ద పెద్ద క్రైన్ల సమాయంతో నిమజ్జనం చేయడం జరిగింది.

# సత్తుపల్లిలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో సత్తుపల్లి మరియు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు మువ్వన్నెల జెండాలు ఎగరవేసి జాతీయ గీతాలను ఆలపించి మంగళవారం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో మరియు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లు మువ్వన్నెల జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రవిబాబు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, మున్సిపల్ సిబ్బందితో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యో



గేశ్వరరావు, ఏసిపి కార్యాలయంలో ఏసిపి అనిశెట్టి రఘు, పోలీస్ స్టేషన్‌లో సిఐ టి. కిరణ్, ఎంపిడివో కార్యాలయంలో ఎండివో నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్ కార్యాలయంలో డిఈ వెంకటేశ్వరరావు, నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఈఈ శ్రీనివాసరెడ్డి, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ స్నేహలత, ఆర్టీసీలో డిపో మేనేజర్ రాజ్యలక్ష్మీ, ఎఫ్‌డిసి కార్యాలయంలో డిఎం గణేష్, విద్యుత్‌శాఖ కార్యాలయంలో డీఈ రాములు, జేవీఆర్ ఓసీ,



కిష్టారం ఓసీల్లో ప్రాజెక్టు అధికారులు ప్రహ్లాద్, ఎంవి నర్సింహారావులు, అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు అధికారిణి ఎన్. కనకదుర్గలు జెండా ఆవిష్కరించడంతో పరిశుభ్రత్రపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే తదితర కార్యాలయాల్లో ఆయాశాఖల అధికారులు, మరియు కార్యాలయాల సిబ్బంది హాజరై మువ్వన్నెల జండాలను ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవ పక్షోత్సవాలు

**కల్లూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త** ఈ నెల17వ తేదీన ఉండి అక్టోబర్ 2వ తేదీ వరకు రోజు వారీ కార్యక్రమాల్లో పారిశుద్ద్య కార్యక్రమాలు, ఆరోగ్య సేవలు, డ్రై డే, శ్రమదాన కార్యక్రమాలు, ఫాగింగ్, తడిచెత్త పొడి చెత్త వేరు చేయుట, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పారిశుద్ద్యం తదితర అంశాలపై గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ తప్పనిసరిగా రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా పల్లెల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంచాయితీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, ఈఓ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మండాలపాడులో విశ్వకర్మ జయంతి వేడుకలు

**పెనుబల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త** మండల పరిధిలోని మండాలపాడు



గ్రామంలో వేంచేసియున్న శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం నందు మంగళవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీలక్ష్మి గణపతి జ్యోతిష్యాలయం (ఎడ్లబంజర) వారి ఆధ్వర్యంలో పూజలు, విశ్వకర్మ పతాకావిష్కరణ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ విశ్వబ్రాహ్మణ సోదరులు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## సత్తుపల్లిలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా నియోజకవర్గ కంద్రమైన సత్తుపల్లిలో నియోజకవర్గస్థాయి బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంట్‌కు పోటీ చేసిన తాండ్ర వినోదరావు మంగళవారం కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు అందజేడయం జరిగింది అనంతరం పేద మహిళలకు దాదాపు 300 మందికి చేనేత చీరలను ఈ సందర్భంగా అందజేయడం జరిగింది. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రాబోయే రోజుల్లో సత్తుపల్లి నియోజకవర్గంలో విస్తృతంగా పార్టీ స భ్యత నమోదు కార్యక్రమాన్ని చేయాలని, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు భాస్కర్ని వీరం రాజు, నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, మట్టా ప్రసాద్, మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, ఆచంటి నాగస్వామి, చెక్కా మధుసుధన్‌రావు, చీకటి వసంతరావు, వందనపు భాస్కర్‌రావు, చందు, అశోక్, వెంకటరామారావు, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## వేమన పధ్యాలు పిల్లలకు నేర్పించండి

### వేమన శతకం పుస్తకాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** వేమన పధ్యాలు సులభతరంగా ఉంటాయని ఇవి పిల్లలకు భవిష్యత్‌లో ఎంతో ఉపయోగపడతాయని ఈ పధ్యాలు పిల్లలందరికీ నేర్పించాలని ఎమ్మెల్యే డా. మట్టా దయానంద్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశాసంస్థ ప్రచురించిన వేమన శతకం పుస్తకాలను ఎమ్మెల్యే డా.రాఘమయి, ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మట్టా దయానంద్ దంపతులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సరళ భాషా విలువలు బాల్యం నుండే నేర్పించడానికి వేమన పధ్యాలు ఉపయోగపడతాయని, పధ్యాలు నేర్చుకోవడానికి వయస్సు నిమిత్తం లేదని వారు అన్నారు. తాను 25 వేమన పధ్యాలు నేర్చుకున్నానని, ఇంకా నేర్చుకుంటూనే ఉన్నానని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మావతి జ్యోతి, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, నాయకులు పింగలి శామ్యూల్, ఉడతనేని అప్పారావు, వెల్ది జగన్మోహన్‌రావు, ఫైజుద్దీన్, కమల్ పాషా, సృజన సభ్యులు రామకృష్ణ, మధుసుధన్‌రాజు, ఆశా డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు






నేలకొండపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలలో జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్దానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ జే.మాణిక్‌రావు, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు ఏఎంసి గ్రేడ్‌త్రీ సెక్రటరీ వి.నాగేశ్వరీ, సబ్‌ట్రెజరరీ కార్యాలయం నందు ఎస్‌టివో అబ్దుల్‌హాఫీజ్, ఎన్‌ఎస్‌పి సబ్ డివిజన్ కార్యాయం నందు ఈఇ మన్మథరావు, మండల వ్యవసాయశాఖ కార్యాలయం నందు ఏవో దేశబోయిన అరుణకుమారి, నేలకొండపల్లి గ్రామం పంచాయతీ కార్యాలయం నందు మండల స్పెషలాఫీసర్, ఎంపిడివో యం.యర్రయ్య, పోలీసు స్టేషన్ నందు ఎస్సై పి.సతీష్, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ కే.రామరావు, స్దానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ నందు సిఐ జగన్నాధరావు జాతీయ త్రివర్ణ పతాకాలను ఎగురవేసారు. అలాగే, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి, మూటాపురం, చెన్నారం, బోదులబండ, రాజేశ్వరపురం పిఏసిఎస్‌ల నందు ఆ యి ా సంఘాల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, బాగం హేమంతరావు, వందనపు నాగేశ్వరరావు, అనంతు కాశయ్య, తన్నీరు కృష్ణమూర్తి జాతీయ త్రివర్ణ పతాకాలను ఎగురవేసారు. అలాగే, స్దానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇతర పాఠశాలలో జాతీయ పతాకాలను ఎగురవేసారు.

# సిడిసి ఆఫీసు పైన ఎగరని జాతీయ త్రివర్ణపతాకం

**-గత ఆగష్టు 15న ఇదే తంతు..జాతీయ జండా ఎగురలేదు**

**-అసలు కార్యాలయమే తెరవరు..జీతాలు మాత్రం తీపుకుంటారు**



నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సాక్షిగా మంగళవారం నేలకొండపల్లి లోని చెరకు అభివృద్ధి మండలి (సిడిసి) కార్యాలయం పైన జాతీయ త్రివర్ణ పతాకం ఎగురవేయలేదు. జాతీయ పతాకాన్ని ఎగుర వేయాలని ప్రభుత్వ ఆధేశాలు ఉన్నప్పటికి ఆధేశాలను ఇక్కడి సిడిసి కార్యాలయంలో అమలు జరగలేదు. అసిస్టెంట్ కేన్ కమీషనర్ ఖమ్మం కార్యాలయం పరిధిలోని నేలకొండపల్లి లోని సిడిసి కార్యాయంలో నెలకొన్న దుస్థితి ఇది. నేలకొండపల్లి గ్రామం నందు అద్దె భవనంలో నిర్వహిస్తున్న చెరకు అభివృద్ధి మండలి కార్యాలయం పాలకవర్గాలు ఉన్నప్పుడు తప్ప ఏనాడు ఇక్కడి కార్యాలయం తలుపులు తెరచిన దాఖలాలు లేవని స్దానిక గ్రామస్తులు చెబుతున్నారు. ఈ కార్యాలయంలో పని చేసే క్లర్క్, అటెండర్ మాత్రం నెల నెల జీతాలు మాత్రం తీసుకుంటారు. దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవమైన గత ఆగస్టు 15వ తేదీన కూడా ఇక్కడి చెరకు అభివృద్ధి కార్యాలయం పైన జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయలేదంటే పరిస్దిఇ ఏమిటో అర్ధమౌతుంది. అంటే, జాతీయ త్రివర్ణ పతాకంకు సిడిసి అధికారులు ఏపాటి గౌరవం ఇస్తున్నారో పరిస్దితి అవగతం అవుతుంది. ఇక్కడి సిడిసి కార్యాలయంలో ఒక క్లర్క్, ఒక అటెండర్ విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే, ఇక్కడి సిడిసి కార్యాలయం లోని క్లర్క్‌ను డిప్యూటేషన్ పై ఖమ్మం నగరం లోని అసిస్టెంట్ కేన్ కమీషనర్ కార్యాలయంకు బదిలీ చేసారు. కాగా, ఇక్కడి సిడిసి కార్యాలయంలో కేవలం అటెండర్ మాత్రమే ఉంటారు. జాతీయ జండాలను ఎగురవేయాలని ప్రభుత్వం ఆధేశాలు ఇచ్చినా ఆఆధేశాలను చెరకు అభివృద్ధి మండలి ఉన్నతాధికారులు ఏమాత్రం పాటించలేదు. చెరుకు అభివృద్ధి మండలి పాలకవర్గం ఉన్నప్పుడు పాలకవర్గం వారు ఎగురవేస్తారు. కానీ, నేలకొండపల్లి సిడిసి పాలకవర్గం లేనప్పుడు ఎవ్వరు ఎగురవేయాలని సదరు అధికారులే తిరిగి ప్రశ్నిస్తున్న వైనం సంభందిత ఉన్నతాధికారుల అలసత్వం, నిర్లక్ష్యంకు అద్దం పడుతోంది. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకల విషయమై ఖమ్మం లోని చెరకు అసిస్టెంట్ కేన్ కమీషనర్ ఎం.రవీందర్‌రావును మంగళవారం స్దానిక 'ప్రభాతవార్త' సెల్‌ఫోన్‌లో వివరణ కోరగా తమశాఖ ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉందని, నేలకొండపల్లి చెరకు అభివృద్ధి మండలి కార్యాలయం పైన జాతీయ జండా ఎగుర వేయాలని ఆధేశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. అక్కడి కార్యాలయంలో తగిన సిబ్బంది లేని కారణంగా సిడిసి కార్యాయం పైన జాతీయ జండాను ఎగురవేయలేదని ఆయన ముక్త సరిగా సమాధానం చెప్పారు.

# 19నుంచి 30వరకు పంట రుణమాఫీ రైతుల కుటుంబ సభ్యుల షెడ్యూల్డ్ ఇదే



నేలకొండపల్లి, ప్రభాతవార్త:

పంట రుణమాఫీ కాని రైతులు కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం ఈ నెల 19వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నేలకొండపల్లి మండలం లోని అన్ని గ్రామాలలో కుటుంబ సభ్యుల నిర్ధారణ కొరకు ఫ్యామిల్లీ గ్రూప్ షెడ్యూల్ ప్రకారం నిర్ధారణ కేంద్రాలను నిర్వహించనున్నట్లు నేలకొండపల్లి మండల ఏవో దేశబోయిన అరుణకుమారి మంగళవారం నేలకొండపల్లి నందు విలేకరులకు షెడ్యూల్డ్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 19వ తేదీన బైరవునిపల్లి, అజయ్‌తండా, 20న చెరువుమాధారం, రాజారామ్‌పేట, 21న అప్పలనర్సింహపురం, రాయగూడెం, 23న నేలకొండపల్లి, సదాశివపురం, సింగారెడ్డిపాలెం, కొత్తకొత్తూరు, తిరుమలాపురం, 24న ముజ్జుగూడెం, గువ్వలగూడెం, 25న ఆరెగూడెం, ఆచార్లగూడెం, అనాసాగరం, 26న బోదులబండ, 27న మంగ్రాజుపల్లి, కోనాయిగూడెం, కొరట్లగూడెం, 28న పైనంపల్లి, రామచంద్రాపురం, 30న చెన్నారం , సుర్దేపల్లి గ్రామాలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలు, రైతు వేదికలు, ఎ ి ఏ ని ఎ స్ కార్యాలయాలలో ఫ్యామిల్లీ నిర్ధారణ కేంద్రాలను నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. ఈ ఫ్యామిల్లీ నిర్ధారణ కేంద్రాలకు వచ్చే రైతులు, వారి కుటుంబ సభ్యులుతో ఆధార్ జీరాక్స్ కార్డులను తమతో తీసుకుని షెడ్యూల్డ్ ప్రకారం సమయానికి వచ్చి ఆప్ నందు ఫోటో దిగి వెళ్ళాలని ఆమె కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలతోనే విద్య సాధ్యం

ముదిగొండ ా ప్రభాతవార్త :

న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా అడిషనల్ కలెక్టర్ డి. మధుసూధన్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా సుమారు గంటన్నర సేపు పదవతరగతి విద్యార్థినులతో విద్య పై ప్రేరణ కలిగించే అంశాలను ముఖాముఖి మాట్లాడుతూ బాగా చదువుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని పదవ తరగతి అనేది విద్యార్థి దశలో ఒక మలుపు అని అన్నారు. హాస్టల్లో చదివే విద్యార్థినులు బాగా చదువుకోవాలని ముఖ్యంగా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని గ్రామీణ ప్రాంతం నుండి పేదరికం నుంచి వచ్చిన వారే ఎక్కువ ఉంటారని, విద్యార్థులు సైతం అదే రీతిన కష్టపడి చదివి సమాజంలో ఉన్నత స్థానం పొందాలని అన్నారు కష్టపడి చదివి సమాజంలో ఉన్నత స్థానం పొందాలని అన్నారు. కష్టపడి చదివితే జీవితంలో స్థిరపడవచ్చు అని చెప్తూ ఈ సందర్భంగా స్వామి వివేకానంద సూక్తిని విద్యార్థులకు బోధిస్తూ "లక్ష్యానికి అడ్డం వచ్చేది, లక్ష్యాన్ని దూరం జరిపేది ఏదైనా విషంతో సమానమని" అన్నారు. అలాగే ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు చూసాను కానీ న్యూ లక్ష్మీపురం కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు చాలా చురుకుగా అభినయంగా క్రమ శిక్షణతో ఉన్నారని అధ్యాపక బృందం చాలా అద్భుతంగా క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను, నాణ్యమైన పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని పిల్లలకు అందిస్తున్నారని అభినందించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర మరియు విద్యార్థినులతో కలిసి నేలపై కూర్చుని విద్యార్థినులతో ముఖాముఖి కలిసి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం చేశారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా ప్రకటించండి



నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ డిమాండ్ చేసారు. తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ త్రివర్ణ పతాకంను ఆయన ఎగురవేసారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవంను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో మండల బిజేపి నాయకులు పిట్టల సూరిబాబు, గుండపనేని శ్రీనివాస్, మూడు రమేష్, పిట్టల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎండి పోతున్న పంటలకు సాగునీరు ఇవ్వండి



నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

్లగత కొద్ది రోజులుగా సాగునీరు సరఫరా లేకపోవడంతో ఎండి పోతున్న పంటలకు వెంటనే సాగునీరు సరఫరా చేయాలని, వర్షాలు, వరదల వలన పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ పాలేరు డివిజన్ నాయకుడు పగిడికత్తుల రామదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ జే.మాణిక్‌రావుకు సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకుల బృందం వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం లోని రైతులు సాగు చేస్తున్న పంటలకు సాగునీరు విడుదల కాక ఎండిపోతున్నాయని, వరదలతో రైతులు పంటనష్ట పోయినా ఈప్రాంతంకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏమాత్రం పట్టించుకోకుండా కేవల ం పర్యటలనల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎండిపోతున్న పంటలకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని, లేకపోతే పెద్దఎత్తున రైతులతో ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి చిర్రా బిక్షం, ఐఎఫ్‌టియు నాయకులు తోగాటి నాగయ్య, అరుణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ా పోరాట స్పూర్తిని కొనసాగించడమే ఏచూరికి ఇచ్చే ఘనమైన నివాళి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్పూర్తిని కొనసాగించడమే అమరజీవి సీతారాం ఏచూరికి ఇచ్చే ఘనమైన నివాళి అని నేలకొండపల్లి మాజీ ఎంపిపి, మండల సిపిఎం నాయకుడు రచ్చ నర్సింహరావు వెల్లడించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా మంగళవారం కొరట్లగూడెం గ్రామం నందు అమరజీవి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభతో పాటు గ్రామ సిపిఎం మహసభలను ఆపార్టీ నాయకుడు గురజాల ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఎం జండాను రచ్చా నర్సింహరావు ఆవిష్కరించి ప్రసంగిస్తూ అమరజీవి సీతారాం ఏదూరి ఉద్యమ స్పూర్తి నేటితరంకు ఆదర్శమని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శిగా గురజాల వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ బాధ్యులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు దేగల వెంకటేశ్వరరావు, గదె వెంకటేశ్వర్లు, గురజాల ఉపేందరరావు, దేగల హరిప్రసాదు, సిరికొండ వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ

**ప్రపంచంతో పోటీపడేలా ప్రజాప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది**

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**సన్నవడ్లకి రూ.500బోనస్, పంటల బీమా పథకం వంటి రైతు సంక్షేమ కార్యక్రమాల అమలు**

**జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ నియామకాలు పారదర్శకంగా భర్తీ**

**మున్నేరు వరద బాధితులను సంపూర్ణంగా ఆదుకుంటాం**

**తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి**

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**

విద్యా, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, సాగునీటి రంగం, పారిశ్రామిక అభివృద్ధి, అడ్వాన్స్ టెక్నాలజీ వినియోగం వంటి ప్రాదాన్యత రంగాలలో ప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సాహిత్య ఉద్యమంలో, తెలంగాణ ప్రాంతం రాజులపాలన నుంచి విముక్తికి చేసిన ఉద్యమంలో ఖమ్మం జిల్లా కీలక పాత్ర పోషించిందని అన్నారు. సాహిత్యం, సాంస్కృతిక ఉద్యమానికి బీజాలు వేసిన ఆది శ్రీకృష్ణదేవరాయ స్ఫూర్తితో వచ్చిన గ్రంధాలయ ఉద్యమం, మూడవ ఆంధ్ర మహాసభలు ఖమ్మం, మధిర ప్రాంతాలలో జరిగాయని, అల్లీనగర్ ప్రాంతానికి చెందిన మహానీయుడు ఒట్టికొండ రామ కోటయ్య బాల్యం నుంచి నాటి జాతీయ ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ముదిగొండ, గోకినేపల్లి, వెంకటాయపాలెం, మధిర, తెల్దారుపల్లి, ఎర్రుపాలెం, రావినూతల, గోవిందాపురం మొదలగు ప్రాంతాలు నిత్య పోరాట క్షేత్రాలుగా ఉన్నాయని బొమ్మకంటి సత్యనారాయణ, రావెల్ల సత్యం, రావెల్ల వెంకట రామారావు లాంటి ఎందరో మహానీయులు సాయుధ పోరాటంలో భాగం అయ్యాన్నారు. తెలంగాణ ఏర్పాటు చారిత్రక అనివార్యంగా మేధావులు భావించారని, తెలంగాణ సాహిత్య ఉద్యమానికి డాక్టర్ సి.నారాయణరెడ్డి, దాశరధి కృష్ణమాచారి వంటి ఎందరో రచయితలు తెలంగాణ రచయితల సంఘం ఏర్పాటు చేసి పట్టణాలు, గ్రామాలలో పర్యటించిన నాలుగు సంవత్సరాల పాటు ఉద్యమస్ఫూర్తి రగిలించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో జరిగిన విరోచిత పోరాటాల ఫలితంగా మన ప్రాంతం రాజుల పాలన నుండి ప్రజాస్వామ్య భారతదేశంలో 1948 సెప్టెంబర్ 17న విలీనం కావడం జరిగిందని, దీనిని ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్యారంటీ పథకాల అమలుకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఉపముఖ్యమంత్రి తెలిపారు.

ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రారంభించిన మహాలక్ష్మి పథకం క్రింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం, మన జిల్లాలో ఇప్పటి వరకు కోటి 79లక్షలకు పైగా జీరో టిక్కెట్లను మహిళలకు జారీ చేశామని, దీని ద్వారా మహిళలు దాదాపు 84కోట్ల 32లక్షల రూపాయల ఆదా చేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. 500రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా క్రింద జిల్లాలో 3లక్షల94వేల 753 మంది వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడిపై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో 11కోట్ల 19లక్షల సబ్సిడి సొమ్ము జమచేయడం జరిగిందని అన్నారు. గృహజ్యోతి పథకంతో పేదల ఇంటిలో వెలుగు నింపామని, గృహజ్యోతి ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు 2లక్షల57వేల 995 వినియోగదారులకు ప్రతి నెలా జీరో బిల్లులు జారీ చేస్తూ విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రభుత్వం 49కోట్ల 97లక్షల సబ్సిడి చెల్లించడం జరిగిందని తెలిపారు. నిరుపేదలు సైతం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యం పొందాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10లక్షల రూపాయలకు పెంచిందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10వేల876 మంది పేదలు ఆరోగ్యశ్రీని వినియోగించుకుని చికిత్స పొందారని, ఇందుకుగాను ప్రభుత్వం 22కోట్ల 90లక్షలు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున ఈ ఆర్ధిక సంవత్సరంలో 4.5లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాం.

రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల వరకు రుణాలను మాఫీ చేశామని, జిల్లాలోని 1,15,180 మంది రైతుల రుణ ఖాతాలకు సంబంధించి 766కోట్ల 66లక్షల పైగా రుణమాఫీ చేయడం జరిగిందని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసా పథకాన్ని అర్హులైన రైతులకు వర్తింపజేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భూమిలేని రైతు కూలీల కుటుంబాలకు సంవత్సరానికి 12వేల రూపాయలు ఆర్ధిక సహాయం ఈ సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. సన్నవడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లించాలని నిర్ణయించిందని, పంటల బీమా పథకాన్ని ఈ సంవత్సరం నుంచి వర్తింపజేసే దిశగా, రైతు చెల్లించాల్సిన ప్రీమియంను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద జిల్లాలో ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్రంలో అన్ని రంగాల వారికి నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నామని, 2030నాటికి విద్యుత్ డిమాండ్‌ను అంచనా వేస్తూ ఉత్పత్తి పెరిగే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పైలట్ ప్రాజెక్టు క్రింద గ్రామాలలోని రైతులకు పూర్తిస్థాయిలో సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని అన్నారు.

ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ నియామకాలు పారదర్శకంగా భర్తీ చేస్తున్నామని, ప్రైవేటులో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించేందుకు వారి నైపుణ్యాలు పెంపొందించే దిశగా స్కిల్ యూనివర్శిటీతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 63 ఐటిఐ కేంద్రాలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందజేసేందుకు నైపుణ్య కేంద్రాలలో పారిశ్రామిక వేత్తలను భాగస్వామ్యం చేశామని, క్యాంపస్ దశలోనే విద్యార్థులకు ఉద్యోగం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యావ్యవస్థను ప్రోత్సహించే దిశగా విద్యా కమీషన్‌ను ప్రభుత్వం నియమించిందని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, అంగన్‌వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్లో మార్చుతున్నామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 25ఎకరాల స్థలంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ, జనరల్ విద్యార్థుల కోసం సమీకృత మోడల్ స్కూల్స్ నిర్మించబోతున్నామని, ప్రస్తుతం సంవత్సరం 120కోట్లు పైగా ఖర్చు చేసి దాదాపు 50నుంచి 60 సమీకృత మోడల్ స్కూల్స్ ప్రారంభించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పటిష్టంగా శాంతిభద్రతలు నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్స్ వాడకంపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నామని అన్నారు.

దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన కుండపోత వర్షాల కారణంగా ఖమ్మంలో మున్నేరు నది 40అడుగులకు పైగా ఉదృతంగా ప్రవహించి వరదలతో ముంచేత్తిందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలు కాపాడుతూ సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేయడంలో జిల్లా యంత్రాంగం, అన్నిశాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఉప ముఖ్యమంత్రి ప్రశంసించారు. వరదల వల్ల ఇల్లు దెబ్బతిన్న 15వేల96కుటుంబాలకు 16వేల500 రూపాయల చొప్పున పంపిణీ చేశామని, పంట నష్టం జరిగిన ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పరిహారం, ఆస్తి, పశు నష్టం జరిగిన వాటికి పరిహారాన్ని అందజేస్తామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలకు సందేశాన్ని ఇచ్చిన తర్వాత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు.

జిల్లా పౌర సరఫరాలశాఖ, వ్యవసాయ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఎన్‌పిడిసిఎల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ లబ్దిదారులకు అలాట్మెంట్ కాఫీలను అందజేశారు. అనంతరం మెప్మా, డ్వాక్రా మహిళలు కూర్చున్న చోటికి వెళ్లిన ఉప ముఖ్యమంత్రి ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్ధికంగా ఎదగాలని సూచించారు. రూరల్ ప్రాంతాల్లో మహిళా సంఘాలు తయారుచేసిన పరికరాలను పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు మార్కెటింగ్ చేయాలని, కొత్త కొత్త వినూత్న ఆలోచనలతో ఆదాయం పెంపొందించుకోవాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ, డి.మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ట, జిల్లా అటవీ అధికారి సిద్దార్ధ విక్రమ్‌సింగ్, జెడ్పిసిఈవో దీక్షారైనా, డిఆర్డీవో సన్యాసయ్య,జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏరియా జీఎం




**రుద్రంపూర్, సెప్టెంబర్ 17 – ప్రభాతవార్త:**

సెక్రటరీ మినీస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశానుసారం సింగరేణి వ్యాప్తంగా స్వచ్చతా స్పెషల్ కాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఏరియాలోని జీఎం కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. సీఎండీ దిశానిర్దేశాలతో సంస్థ వ్యాప్తంగా ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు ప్రిపరెటరీ ఫేస్ స్వచ్చతపై వివిధ కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. అందులో భాగంగా ఏరియాలోని అన్ని గనులు, డిస్పెన్సరీల్లో, డిపార్ట్‌మెంట్‌లలో, ఆఫీసుల్లో ఈ కార్యక్రమం నిర్వహించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సౌజన్య, సాగర్, ఇంచార్జి ఎస్వోటు జీఎం శ్రీరమేష్, రామకృష్ణ, దుర్గా ప్రసాద్, హనుమలత పాల్గొన్నారు.



## భద్రాచలం గణేష్ నిమజ్జనంలో అపశృతి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని గోదావరి నది ఒడ్డున నిర్వహించే గణేష్ నిమజ్జనంలో మంగళవారం ఉదయం అపశృతి చోటుచేసుకుంది. వినాయకుడిని క్రేన్‌తో కిందకు దింపే క్రమంలో విగ్రహం జారిపోయి రేగళ్ళ రాజేష్ అనే గజ ఈతగాడిపై పడిపోయి కాలు విరిగింది. రాజేష్‌ను స్థానికంగా ఉన్న సిబ్బంది ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి వైద్యసేవలు అందిస్తున్నారు.



## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**

మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు కలెక్టర్, క్యాంపు కార్యాలయంలోని మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ట, అధికారులు తదితరులు ఉన్నారు.

# నూతనోత్తేజాన్ని నింపిన నవరాత్రి ఉత్సవాలు

**- ప్రతీ పల్లె, బస్తీ ఆధ్యాత్మికతను సంతరించుకుంది**
**- గణపతి శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని**




కొత్తగూడెం, - ప్రభాతవార్త:
గణపతి నవరాత్రి ఉత్సవాలు వయోబేధం లేకుండా ప్రతీ ఒక్కరిలో నూతనోత్తేజానినన నింపిందని, కలిసికట్టుగా జరుపుకున్న గణపతి ఉత్సవాలు సమాజ హితమని, సంస్కృతి రక్షణకు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రకాశం స్టేడియంలో జరిగిన గణపతి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని శోభాయాత్రను ఆయన ప్రారంభించారు. రైల్వే స్టేషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై నుంచి వివిధ ప్రాంతాల నుంచి వందలాదిగా నిమజ్జనానికి బయల్దేరిన వినాయక విగ్రహాలకు పూలు చల్లి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... తొమ్మిది రోజుల పాటు ప్రతీ పల్లెలో, ప్రతీ బస్తీలో ఆధ్యాత్మికత సంతరించుకుందని, ఇది భావితరాలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. శోభయాత్ర సందర్భంగా బస్తీలు, గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు చేయడం అభినందనీయమని అన్నారు. మున్సిపల్, పంచాయతీ శాఖల పనితీరును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు, సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.






## స్వచ్ఛత వైపు ప్రతి ఒక్కరు అడుగులు వేయాలి



కామేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:
స్వచ్ఛత వైపు ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని మండల వ్యవసాయ అధికారి, కామేపల్లి పంచాయతీ ప్రత్యేక అధికారి బి.తారా దేవి, పంచాయతీ కార్యదర్శి ఆర్.నరసింహ పిలుపునిచ్చారు.మంగళవారం కామేపల్లి పంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తారా దేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.వేడుకల విశిష్టతను వివరించారు.అనంతరం సంపూర్ణ స్వచ్ఛత సాధనకై సమిష్టిగా స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించారు.గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, యువజనులు, మాజీ ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించటం జరిగింది.సంపూర్ణ స్వచ్ఛతను సాధిద్దాం అభివృద్ధి బాటలో ముందుకు సాగుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్, మాజీ సొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చయ్య, మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, కొర్ర రాములు, యువజనులు మోసం యుగంధర్, అజ్మేరా మాన్సింగ్,అజ్మీర కృష్ణ, పంచాయతీ సిబ్బంది శీలపాక శేషయ్య, పెరుగు శ్రీను, అజ్మీర రమేష్, అజ్మీర పవన్, కన్నేబోయిన హనుమంతరావు, అజ్మీర భక్తియా, అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, వై.జ్ఞానమ్మ, డి.వసంత, ఎస్.సత్యవతి, ప్రముఖ సామాజిక వేత్త, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# కామేపల్లిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

కామేపల్లి, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన కామేపల్లిలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.అనంతరం విశిష్టతను వివరించి స్వీట్లు పంపిణీ చేశారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జి.రవీందర్, రైతు వేదికలో ఏవో బి.తారా దేవి, సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం కట్టా సురేంద్రబాబు, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేక అధికారి బి.తారా దేవి, పీహెచ్సీ లో డాక్టర్ నెల్లూరి చందన, గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి, సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ పి.ప్రభాకర్ రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఆర్ఐ సక్రు నాయక్, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ఆర్.నరసింహ, ఏఈఓ బి.శ్రీ కన్య, కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, గ్రామ పెద్దలు దీవెల రంగయ్య, మండల పరిషత్ పర్యవేక్షకులు టి.నరేందర్, ఫార్మసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అనంతరం సంపూర్ణ స్వచ్ఛత కోసం సమిష్టిగా ప్రతిజ్ఞ నిర్వహించారు.మొక్కులు కూడా నాటారు.







## వేలంలో గణేష్ లడ్డూ దక్కించుకున్న కాంగ్రెస్

కారేపలి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :
చీమలవారిగూడెం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జరిగిన వేలంపాటలో వినాయక లడ్డూను మండల కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య 21 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఐలయ్య మాట్లాడుతూ ఆ ఏకదంతుని కరుణాకటాక్ష వీక్షణాల వల్ల తాను వరుసగా నాలుగు సార్లు ఆ లంబోదరుని లడ్డును వేలంలో దక్కించుకున్నానన్నారు. నాలుగవసారి వేలం పోటా పోటీగా నడిచిందని, అయినా విఘ్నేశ్వరుని దయవల్ల చివరకు తనకే దక్కిందన్నారు. గడ్డం వెంకటేశ్వర్లు, మద్దిబోయిన కోటయ్య, చెవుల భద్రయ్య, దొడ్డా రామకృష్ణ, మేకల భద్రయ్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

విశ్వకర్మ బోధనలే ప్రపంచానికి దిక్సూచిలా పనిచేస్తున్నాయని ఆయన సూక్తులే నేటి సమాజానికి ఆదర్శమని శ్రీపోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థాం చైర్మన్, మండల విశ్వబ్రాహణ సంఘం నేత తుమ్మోజు రామమూర్తి అన్నారు. మంగళవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ జండాను ఆయన ఆవిష్కరించారు.

## కారేపల్లిలో ఏచూరి సంతాప సభ.

కారేపల్లి, సెప్టెంబర్ 17,, ప్రభాతవార్త :
మార్క్సిజాన్ని, సమాజాన్ని అధ్యయనం చేసిన ప్రపంచ మేధవి సీపీఐ ఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అని సీపీఐ ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య వీరభద్రం అన్నారు. ఏచూరి సంస్మరణ సభలో మాట్లాడుతూ చట్ట సభలలో దేశ సమస్యల పై తన దైన సీపీఐ ఎం వాణిని వినిపించి వైర పక్షాన్ని సైతం మెప్పించగల్గి సమర్ధుడన్నారు. సమాచార హక్కు చట్టం విద్యా హక్కు చట్టం వంటి ప్రజాయోపయోగ చట్టాలను తీసుకరావటానికి ఏచూరి కృషి ఎంతో ఉందన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, సీపీఐ ఎం జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, దానరి మల్లయ్య, కే ఉమావతి, ముండ్ల ఏకాంబరం, కరపటి సీతారాములు, కరకపల్లి రాయమల్లు, దారావత్ రవి, భూక్య లక్ష్మన్ సీఐటీయు నాయకులు జీ నర్సింహారావు, భాగం వెంకటేశ్వర్లు, కేలోత్ రవి, ఎస్ నాగమణి అజ్మీర శోభన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ పై అనుచరులు దాడి

క్రైం ఖమ్మం సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :
ఆటో యూనియన్‌లో ఉన్న సభ్యులు రెండు వర్గాలుగా విడిపోయి ఓ వర్గం వ్యక్తి పై దాడిచేసి కర్రలతో కొట్టగా తీవ్రంగా గాయపడి ఆసుపత్రి



పాలైన సంఘటన ఫిర్యాదు తండ్రి యస్.కె. నాగుల్‌మీరా పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా వున్నాయి ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూఅగ్రహారం కాలనీ రోడ్‌లో నివసిస్తున్న మస్తాన్ (38) అనే వ్యక్తి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. కొద్దిరోజులుగా హజారే వర్గం నువ్వు కూడా మావైపు తిరగాలిలేకుంటే నీ అంతు చూస్తామని వెంకన్న, వీరబాబు, ప్రసాదు, రాకేశ్, సతీష్, సంతోష్ బెదిరించారు. సోమవారం రాత్రి గణేష్ నిమజ్జన సమయంలో ఫిర్యాదు ఇంటిదగ్గర ఉన్న సమయంలో ఒక్కసారిగా అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బాదిత తండ్రి ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## వార్త ప్రభావం

**-భగీరథ వాల్‌గొయ్యి మరమ్మత్తులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు సెంటర్‌లో ప్రమాదకరంగా ఉన్న మిషన్ భగీరథ వాల్‌గొయ్యిను సంబంధిత శాఖ అధికారులు మంగళవారం మరమ్మత్తులు చేపట్టారు. ఈ నెల 15వ తేదీన ప్రమాదకరంగా భగీరథ వాల్‌గొయ్యి అనే శీర్షికన ప్రభాతవార్తలో ప్రచురితమైన కథనానికి మిషన్‌భగీరథ అధికారులు స్పందించారు. మిషన్ భగీరథ డీఈ ఏసుబాబు ములకపాడు గ్రామం వద్ద ప్రమాదకరంగా ఉన్న భగీరథ వాల్‌గొయ్యిను పరిశీలించారు. తక్షణమే వాల్‌గొయ్యికి మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత గుత్తేదారుడిని ఆదేశించడంతో ములకపాడు సెంటర్‌లోని భగీరథ వాల్‌గొయ్యికు మరమ్మత్తులు చేపట్టారు. రహదారికంటే కిందకు ఉన్న గొయ్యిని పైకి నిర్మించారు. ప్రమాదాలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకున్నారు.

## రైతుల సమస్యలు మంత్రి దృష్టికి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దర్శి సాంబశివరావు మంగళవారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళారు. కొత్తగూడెంలో జరిగిన రైతు సదస్సుకు ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు.

## దివ్యాంగుల ఫిజియోథెరఫి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న సీఎస్ఐ పాఠశాలలో ప్రతి మంగళవారం దివ్యాంగులైన విద్యార్థులకు అందిస్తున్న ఫిజియోథెరపి సేవలను సద్వినియోగం చేసుకోవాలని దుమ్ముగూడెం తహసిల్దార్ ఎం.అశోక్‌కుమార్ విద్యార్థి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మంగళవారం లక్ష్మీనగరంలోని సీఎస్ఐ పాఠశాలలో ఫిజియోథెరపి శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ ప్రారంభించి మాట్లాడుతూ .. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ కనకనాగు, ప్రత్యేక ఉపాధ్యాయులు సతీష్, నాగిని, ఆర్పై కల్లూరి వెంకటేశ్వర్లు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

**-జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబర్‌కు ఐఎన్‌టీయూసీ వినతి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ఐటీసీ పీఎస్‌పీడీ పేపర్ పరిశ్రమలో గుర్తింపు సంగం ఎన్నికలు నిర్వహించాలని మంగళవారం కమిషనర్ ఆఫ్ లేబర్ హైద్రాబాద్, జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబర్ వరంగల్‌కు ఐఎన్‌టీయూసీ, మిత్రపక్షాల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం కొనసాగుతున్న గుర్తింపు సంఘం కాల పరమితి ముగియడంతో ఈ వినతిపత్రం సమర్పించినట్లు తెలియజేశారు.

## అత్యుత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థినికి ఆర్థిక సహాయం

భద్రాచలం, ప్రభాతవార్త :



పినపాక మండలం జానంపేట గ్రామానికి చెందిన వజ్ర మానస, ఐఐటీ జేఏఎం - పిజి ఫిజిక్స్‌లో 5042 ర్యాంకు సాధించి, రాజస్థాన్ రాష్ట్రంలోని జోద్‌పూర్‌లో సీటు సంపాదించడం పట్ల సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీవో డేవిడ్‌రాజు ప్రోత్సాహకంగా రూ.50వేలు విద్యార్థినికి అందించారు. ఆమెపై చదువులు చదవడానికి జోద్‌పూర్ వెళ్ళినందున ఆమెతో ఫోన్ ద్వారా సంప్రదించి ఆమె యోగక్షేమాలను, విద్యా విషయాలను అడిగి తెలుసుకున్నారు. రూ.50వేల చెక్కును ఆమె బంధువులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ సంధ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి మండపం వద్ద అన్నదానం

**-ముఖ్య అతిధిగా పాల్గొన్న బట్టా విజయ్‌గాంధీ**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్‌లోని ముదిరాజ్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రిఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ ముఖ్య అతిధిగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. అనేకమంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భజన సతీష్, గుండె వెంకన్న, గోనెల నరసింహారావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

జనగామ టౌన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బచ్చన్నపేట యూత్ పట్టణ అధ్యక్షులు పోచంపల్లి నాగరాజు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కూడిన చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కంటెం కర్ణాకర్, నరేష్, మచ్చ సందీప్‌కుమార్, అజయ్, భాస్కర్, అందె సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ జాతీయ పతాకావిష్కరణలు

బచ్చన్నపేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



డీసీసీ అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి రాచరికం పాలన నుంచి తెలంగాణ ప్రాంత విముక్తి కోసం తొలి విడత ఉద్యమాలు ఎన్నో జరిగాయన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పలు ప్రజాసంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీల ద్వారా ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరిందని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్సిపల్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

జనగామ టౌన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంసందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య మంగళవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛతాహీ సేవా ప్రతిజ్ఞ చేసి కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నేటి నుంచి వచ్చేనెల అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకని పట్టణంలోని 30వార్డుల ఆర్‌పీలు, వార్డు అధికారులు, స్వయం సహాయక సంఘాలకు, శానిటరీ సిబ్బందికి అవగాహన కల్పించి తేదీల వారీగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాల్సిందిగా ఆమె కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రాంప్రసాద్, మునిసపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

జనగామ టౌన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



విశ్వకర్మ జయంతి ఉత్సవాన్ని మంగళవారం అధికారికంగా నిర్వహించినట్లు బీసీవెల్ఫేర్ అధికారి బి.రవీందర్ తెలియచేశారు. ఈసందర్భంగా బీసీవెల్ఫేర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విశ్వకర్మ కులాలకు చెందిన వారు పాల్గొని శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా విరాట్ విశ్వకర్మ గొప్పతనం, కీర్తిప్రతిష్టలను వివరించారు. కార్యక్రమంలో అయిల సోమనరసింహచారి, కురోజు సంపత్‌చారి, అయిల శంకర్, మల్యాల జనార్దన్, కురోజు శ్రీనివాసచారి, అయిల వెంకటేశ్వర్లు, రంగు నరసింహచారి, అయిల భాస్కరచారి, ముక్తుల రాజు, అనంతోజు బ్రహ్మాచారి, గుడివందుల కృష్ణ, పెట్లోజు సోమేశ్వరచారి, రంగు నరసింహచారిలతోపాటు బీసీవెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది ఆర్.కిరణ్, ఈ.కుమారస్వామి, వి.శేఖర్, కె.సురేష్, హెచ్.గణేష్, సిహెచ్.రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి ఏకపక్ష ధోరణి వీడాలి

**-కాంగ్రెస్ నాయకులు గిద్దెలరమేష్**

బచ్చన్నపేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



కొమ్మూరి ఏకపక్ష ధోరణి వీడాలని బచ్చన్నపేట మండలకాంగ్రెస్ నాయకులు గిద్దెల రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ డీసీసీ అధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల అభ్యున్నతికి కృషిచేయాలి కానీ గ్రూపు రాజకీయాలకు వత్తాసు పలుకుతూ కార్య కర్తలను అ యొ ా వ ు య ా ని కి గురిచేస్తున్నారని, అందువలన జనగామలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని, సొంత పార్టీ నేతలే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని విమర్శిస్తున్నారంటే అతని పనితీరుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుల సలహాల సూచనలు పాటించి అందరిని కలుపుకపోయి పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని రమేష్ కోరారు.